ప్రజాశక్తి
బుధవారం 13 ఆగస్టు 2025 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

గుంటూరులో కుండపోత

విస్తారంగా వర్షాలు - పెరుగుతున్న వరద - కృష్ణాతీరానికి ముంపు సమస్య



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి కారణంగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం సాయంత్రం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు జిల్లాలోని పలు ప్రాంతాల్లో కుండపోతగా, పలు ప్రాంతాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. బుధవారం అల్పపీడనం పూర్తి స్థాయిలో ఏర్పడితే రానున్న నాలుగు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. బుధవారం నుంచి శుక్రవారం వరకు రెండు జిల్లాల్లోనూ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో వరద ప్రభావం కూడా పెరిగే అవకాశం ఉంది.

మంగళవారం రాత్రి సాగర్ జలాశయానికి 1.86 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో పులిచింతల, ప్రకాశం బ్యారేజికి వరద పోటు పెరుగుతోంది. బుధవారం ఉదయానికి ప్రకాశం బ్యారేజికి రెండు లక్షల క్యూసెక్కుల నీరు చేరవచ్చునని తెలుస్తోంది. మంగళవారం రాత్రి 7 గంటలకు లక్ష క్యూసెక్కులు వస్తుండగా వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి భారీ వరద వస్తుండటంతో కృష్ణాతీరానికి బుధవారం నుంచి వరద పెరిగే అవకాశం ఉందని తెలిసింది. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో పులిచింతలకు కూడా వరద మరింత పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే సాగర్, పులిచింతల జలాశయాలు పూర్తిగా నిండాయి. దీంతో వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువకు విడుదల చేస్తుండటంతో కృష్ణాతీరానికి ముంపు సమస్య పొంచి ఉంది. ప్రకాశం బ్యారేజికి పులిచింతలలో పాటు ఖమ్మం, కృష్ణా జిల్లాల నుంచి కూడా వరద ప్రవాహం వచ్చి కలుస్తోంది.

మరో వైపు వర్షాల వల్ల రహదారులు దెబ్బతింటున్నాయి. గుంటూరులో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. డొంకరోడ్డు, కంకరగుంట అండర్ పాస్ వద్ద వర్షం నీరు చేరి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. రాత్రి వేళ భారీ వర్షం కురవడం, వాహనాల మళ్లింపులతో వాహనదారులు పలు సమస్యలు ఎదుర్కొన్నారు. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. గుంటూరులోని పలు కాలనీల్లోకి వర్షం నీరు చేరింది. స్థానికులు రాకపోకలకు ఆటంకాలు ఏర్పడ్డాయి.

వర్షాలతో వ్యవసాయ పనులకు ఆటంకం ఏర్పడుతోంది. గత రెండు మూడు రోజుల్లో విత్తనాలు నాటిన ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిస్తే ప్రాథమిక దశలోనే పైర్లకు నష్టం ఏర్పడుతుంది. దీంతో పలు ప్రాంతాల్లో మళ్లీ విత్తనాలు ▶ 2లో

సాగర్‌కు భారీగా వరద

ప్రాజెక్ట్ 18 గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల 2 లో



వార్షికోత్సవ ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న పల్నాడు కలెక్టర్, నరసరావుపేట ఎమ్మెల్యే తదితరులు

వాస్తవాలను ప్రజలకు చేరేవేసే ప్రజాశక్తి

- 45వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ సభలో పల్నాడు కలెక్టర్ అరుణ్‌బాబు
- విద్యార్థి దశ నుండే పత్రికలను చదవడం అలవాటు చేసుకోవాలి : ఎమ్మెల్యే అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వాస్తవాలను అక్షర రూపంలో ప్రజలకు చేరవేసే కరదీపిక ప్రజాశక్తి దినపత్రిక అని, కార్మికులు, కర్షకులతో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయ, స్కీం వర్కర్ల సమస్యలపై వాస్తవాలను వెలుగులోకి తెస్తూ 45వ వార్షికోత్సవం జరుపుకోవడం అభినందనీయమని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు. వార్షికోత్సవం సందర్భంగా ప్రచురించిన ప్రత్యేక సంచికను నరసరావుపేటలోని మున్సిపల్ అతిథి గృహంలో కలెక్టర్‌తోపాటు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు, సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ తదితరులు మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ప్రజాశక్తి ఉమ్మడి గుంటూరు జిల్లా ఇన్‌ఛార్జి చుక్కా శంకరరావు అధ్యక్షతన జరిగిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ విలువలకు కట్టుబడి నిజాన్ని నిర్భయంగా ప్రజలకు చేరవేయడం ప్రజాశక్తికే సాధ్యమన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో అక్షరాలను ఆయుధంగా మలిచి ఉద్యమానికి ఊపిరి పోసిందని, ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని 1981 నుండి దినపత్రికగా ఆవిర్భవించిందని చెప్పారు. ప్రజా సమస్యలను వెలికితీస్తూ కథనాలు రాస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారాన్ని ఎప్పటికప్పుడూ ప్రజలకు చేరవేస్తోందని తెలిపారు. ప్రతి అక్షరం ప్రజల పక్షంగా నిలిచిన ప్రజాశక్తి ఇలాంటి వార్షికోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ ప్రజాశక్తి కార్మిక, కర్షక వర్గ ▶ 2లో

అన్ని బస్సుల్లోనూ 'స్త్రీ శక్తి'ని అమలు చేయాలి : ఐద్వా

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్



రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుండి అమలు చేయబోతున్న స్త్రీ శక్తి పథకం ద్వారా అన్ని రకాల బస్సుల్లో స్త్రీలకు ఉచిత ప్రయాణం అమలు చేయాలని, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి డిమాండ్ చేశారు. కొలనుకొండలోని ఐద్వా రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఆమె మాట్లాడుతూ ఐదు రకాల బస్సుల్లోనే స్త్రీ శక్తి పథకం అమలు చేయడం సరికాదని అన్నారు. సప్తగిరి ఎక్స్‌ప్రెస్‌లు, సూపర్ డీలక్స్, అల్ట్రా డీలక్స్, స్టార్ లైన్లు, అన్ని రకాల ఏసీ బస్సులు, నాన్ స్టాప్‌లు, అంతర్రాష్ట్ర సర్వీసులు, కాంట్రాక్ట్ క్యారేజ్ సర్వీసులు, చార్టెడ్ సర్వీసుల్లోనూ ఉచిత ప్రయాణం అమలు చేయాలన్నారు. పథకం అమలైన తర్వాత ప్రయాణికుల సంఖ్యను బట్టి బస్సులు కొంటామని చెప్పడం మోసమన్నారు. తెలంగాణ, ఇతర రాష్ట్రాల్లో స్త్రీలకు బస్సులను పరిమితి చేయలేదని ఆమె గుర్తు చేశారు. పల్లెలకు బస్సు సర్వీసులు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రజా రవాణా సరిగా ఉంటేనే ఆక్యుపెన్సి పెరిగి, రాష్ట్ర ఆదాయం పెరగడంతో పాటు మహిళల ఉత్పాదకతతో రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతుందని చెప్పారు.

డ్రోన్ ద్వారా చిన్నారి ఆచూకి

తప్పిపోయిన గంటలో తల్లిదండ్రులకు అప్పగింత - 2 లో

ప్రాణత్యాగం చేసినచోటే స్థూపాలు

- స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి : మంత్రి మనోహర్
- రణరంగ్ చౌక్‌లో అమరవీరుల స్థూపాల వద్ద ఘన నివాళి

ప్రజాశక్తి - తెనాలి

అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో అమరులైన వారి స్థూపాల వద్ద అమరుల సంస్మరణ సభ పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. తొలుత విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. విద్యార్థులతో కలిసి అధికారులు, ప్రజా ప్రతినిధులు పురపాలక సంఘ కార్యాలయం నుండి భారీ ర్యాలీగా రణరంగ చౌక్‌కు చేరుకున్నారు. ఎన్‌సిసి క్యాడెట్ల నుండి మంత్రి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మా గాంధీ పిలుపు ▶ 2లో

అమరవీరుల స్థూపాల వద్ద మంత్రి, సబ్ కలెక్టర్ తదితరులు





స్వాధీనం చేసుకున్న గంజాయి నిల్వలతో పోలీసులు

భారీగా గంజాయి దహనం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో కొన్ని నెలల కాలంలో స్వాధీనం చేసుకున్న గంజాయిని జిందాల్ ప్లాంట్ సహకారంతో తగులబెట్టినట్టు గుంటూరు జిల్లా ఎస్‌పి సతీష్ కుమార్ తెలిపారు. గుంటూరులోని పోలీసు కల్యాణ మండపంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈగల్ సెల్ ఎస్‌పి నగేష్ కుమార్ గంజాయి దహన ప్రక్రియను చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా 2016 నుండి 2024 సంవత్సరం వరకు 17 పోలీస్ స్టేషన్లలో నమోదైన 113 కేసుల్లో 1868 కేజీల గంజాయి (ఆకు), 2.233 లీటర్ల గంజాయి (ద్రవము), మరో 23 గ్రాముల ఎండిఎంఎ, ఇతర సింథటిక్ మాదక ద్రవ్యాలను నల్లపాడు పోలీస్ పరిధిలోని ఓబులనాయుడు గ్రామ సమీపాన గల జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్‌లో దహనం చేశామన్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 44 కేసులు నమోదు చేశామన్నారు. 143.96 కిలోల పొడి గంజాయి, 1.172 లీటర్ల ద్రవ గంజాయి, 500 గ్రాముల హైడ్రో గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలను తక్కువ పరిమాణంలో స్వాధీనం చేసుకున్నామని ▶ 2లో



సాంస్కృతిక ప్రదర్శనలిస్తున్న విద్యార్థులు

ప్రాణత్యాగం చేసినచోటే స్థూపాలు

(మొదటి పేజీ తరువాయి)

మేరకు 1942 ఆగస్టు 12న తెనాలిలో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో ఏడుగురు స్వాతంత్ర్య సమరయోధులైన మాజేటి సుబ్బారావు, సిరిగిరి లింగం, భాస్కరుని లక్ష్మీనారాయణ, తమ్మినేని సుబ్బారెడ్డి, గాలి రామకోటయ్య, ప్రయోగ రాఘవయ్య, జాస్తి అప్పయ్య అమరులయ్యారని చెప్పారు. స్వరాజ్యం కోసం రైతులు తమ ఆస్తులను త్యాగం చేశారని, మహిళలు తమ మెడలోని నగలను గాంధీజీకి అందజేసి దేశ సేవలో భాగమయ్యారని కొనియాడారు. క్విట్ ఇండియా ఉద్యమం ఘటన జరిగిన 17 ఏళ్ల తర్వాత, అమరవీరుల జ్ఞాపకార్థం వారి ప్రాణాలు కోల్పోయిన చోటే ఏడు స్థూపాలు ఏర్పాటు చేసి ఆ ప్రదేశానికి రణరంగ చౌక్ అని నామకరణం చేసినట్లు గుర్తు చేశారు. ఈ సందర్భంగా శిల్పకళా రంగంలో కాటూరి వెంకటేశ్వరరావును, వైద్యరంగంలో డాక్టర్ శారదను, సామాజిక కార్యకర్తగా హెల్పింగ్ సోల్జర్స్ సంస్థ ప్రతినిధి ఇనయతుల్లా, గంజాయి నిర్మూలనకు పాటుపడుతున్న డిఎస్పీ బి.జనార్ధనరావు, మరికొన్ని రంగాల్లో ప్రముఖులను మంత్రి సత్కరించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సంజన సిన్హా, మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ వి.లక్ష్మీపతిరావు, తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ, ఎంపీడీవో అత్తోట దీప్తి, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్పర్సన్ నన్నపనేని రాజకుమారి, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గుంటూరులో కుండపోత

(మొదటి పేజీ తరువాయి)

నాటాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పటి వరకు ఈ ఏడాది వర్షాలు ఆశాజనకంగా ఉండటం వల్ల ఖరీఫ్ సాగు మెరుగ్గా ఉంటుందని రైతులు ఆశిస్తున్నారు. గుంటూరు జిల్లాలో జూన్‌లో 97.1 మిల్లీ మీటర్ల వర్షం కురవాల్సి ఉండగా 65.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. జులైలో 164.9 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 223 మిల్లీ మీటర్లు, ఆగస్టులో 164.7 మిల్లీ మీటర్లకుగాను ఇప్పటి వరకు 26.9 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

భారీగా గంజాయి దహనం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. ఈ కేసుల్లో మొత్తం 219 మంది నిందితులుగా ఉండగా 173 మందిని అరెస్టు చేశామని, నిందితుల్లో ఎక్కువ మంది 14-40 ఏళ్ల వారని, వీరిలో 107 మంది 25 ఏళ్ల కంటే తక్కువ వయస్సు గలవారని వివరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి రవికుమార్, డిఎస్పి శివాజీ రాజు, సిఐలు రాజశేఖర్‌రెడ్డి, విక్టర్, శ్రీనివాసరావు, వంశీధర్, రామానాయక్, నారాయణ స్వామి పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్ చేస్తున్న వాహనాలు సీజ్

ప్రజాశక్తి - నకరికల్లు : అక్రమంగా మైనింగ్ నిర్వహిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ పుల్లారావు అన్నారు. త్రిపురాపురం కొండలలో కొద్ది రోజులుగా అనుమతులు లేకుండా మైనింగ్ నిర్వహిస్తున్నారు. మంగళవారం మధ్యాహ్నం పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు నరసరావుపేట నుండి పిడుగురాళ్ల వెళుతుండగా కొండల్లో మైనింగ్ విషయం తెలుసుకున్నారు. వాటిపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, అధికారులను ఆదేశించగా అధికారులు తనిఖీలు చేపట్టి పొక్లెయినర్, లారీని స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశారు.



డ్రోన్ ద్వారా చిన్నారి ఆచూకీ

తప్పిపోయిన గంటలో తల్లిదండ్రులకు అప్పగింత

ప్రజాశక్తి-సత్తెనపల్లి

తప్పిపోయిన మూడేళ్ల పాపను గంటలోపు పోలీసులు గంటలో కుటుంబం వద్దకు చేర్చారు. దీనిపై వివరాలను స్థానిక పట్టణ పోలీస్‌స్టేషన్‌లో డిఎస్పి ఎం.హనుమంతరావు వెల్లడించారు. మంగళవారం మధ్యాహ్నం రెండున్నర గంటలప్పుడు పట్టణంలోని నాగన్నకుంటలో దేవర గురవయ్య కుమార్తె మూడేళ్ల నీలిమ ఆడుకుంటూ పక్కనున్న 20వ వార్డులోకి వెళ్లిపోయింది. కొద్దిసేపటికి ఆ పాపకు ఏమీ తెలియక ఏడుస్తుండడంతో స్థానికులు ఆ వార్డులోని అంగన్వాడి సెంటర్‌కు పంపించారు. ఇంతలో పాప తల్లిదండ్రులు తమ బిడ్డ కనిపించడం లేదని ఆందోళనకు గురై హుటాహుటిన పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పట్టణ సిఐ ఎన్.నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు మూడు బృందాలుగా డ్రోన్ ద్వారా పట్టణం మొత్తం జల్లెడ పట్టారు. అంగన్వాడి కేంద్రం వద్ద పాప ఉన్నట్లు గుర్తించి అక్కడికెళ్లి పాపను తీసుకుని తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో చిన్నపిల్లలను అపహరించుకుపోయి దేవాలయాల వద్ద భిక్షాటన, ఇతర కార్యక్రమాలకు వాడుతున్నారని, చిన్న పిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



సాగర్‌కు భారీగా వరద

ప్రాజెక్ట్ 18 గేట్ల ద్వారా నీటి విడుదల

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 1,86,258 లక్షల క్యూసెక్కుల వరదనీరు చేరుతుండటంతో మంగళవారం సాగర్ 18 క్రస్టు గేట్లను తెరచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రాజెక్టు ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 28,420 క్యూసెక్కుల నీరు, కుడి కాల్వకు 7086 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 3788 క్యూసెక్కులు, ఎస్ఎల్బీసీకి 1800 క్యూసెక్కులు, మొత్తం అవుట్ ఫ్లోగా 1,86,258 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు ఉండగా ప్రస్తుతం 589.50 అడుగుల వద్ద నీరుంది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు ఉండగా ప్రస్తుతం 310.5510 టీఎంసీల వద్ద కొనసాగుతోంది.

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని సత్రశాల వద్ద కృష్ణా నదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టైల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టు నుంచి దిగువన ఉన్న పులిచింతలకు 1,61,661 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఎస్ఇ కె.వెంకటరమణ తెలిపారు. ప్రాజెక్టుకు చెందిన 12 రేడియల్ క్రస్ట్ గేట్లను 2.5 మీటర్ల మీద ఎత్తి 1,53,756 క్యూసెక్కులు, రెండు యూనిట్ల ద్వారా విద్యుత్తు తయారైన తర్వాత 7905 క్యూసెక్కుల నీరు మొత్తంగా 1,61,661 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నాన్నారు. ఎగువన ఉన్న నాగార్జున సాగర్ నుంచి 1,73,528 క్యూసెక్కుల నీరు వస్తోంది. రిజర్వాయర్లో 75.41 మీటర్ల మేర నీరుండగా ఇది 7.018 టీఎంసీలకు సమానం.

వాస్తవాలను ప్రజలకు చేరేవేసే 'ప్రజాశక్తి'

(మొదటి పేజీ తరువాయి)

పత్రికన్నారు. విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ ప్రత్రికలు చదవటం అలవాటు చేసుకోవాలన్నారు. సోషల్ మీడియా ప్రభావం ఉన్నప్పటికీ జనం గొంతును పాలకుల దృష్టికి తీసుకువెలుతూ ప్రజాస్వామ్య, లౌకిక విలువలకు రక్షణ కవచంగా నిలుస్తోందని చెప్పారు. 'ప్రతి అక్షరం.. ప్రజల పక్షం' అనే నినాదంతో 45 ఏళ్లుగా ప్రజల గొంతుకగా, నిరంతరం ప్రజల పక్షాన నిలబడి, వారి సమస్యలను వెలికితీసి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే పత్రిక ప్రజాశక్తి అని కొనియాడారు. ప్రజా ఆరోగ్యం పట్ల ప్రత్యేక కథనాలతో సంచికలు ప్రచురించి ప్రజలకు చేరవేస్తూ ప్రజారోగ్యానికి సంబంధించి ప్రజాశక్తి అప్రమత్తం చేస్తోందన్నారు.

మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం అనురిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ వాస్తవాలను ప్రజలకు తెలిపి ప్రజా చైతన్యానికి ప్రజాశక్తి దోహదపడుతుందన్నారు. ఇది సామాన్యుడి పత్రికైన ప్రజాశక్తి మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సోషల్ మీడియా శరవేగంగా అభివృద్ధి చెందినా విషయం పట్ల సమగ్ర సమాచారాన్ని అందించేది పత్రికలేనని చెప్పారు. ప్రజల పక్షానే వార్తా విశ్లేషణలు, కథనాలు, ప్రజాస్వామ్యం, లౌకిక విలువలకు నిదర్శనంగా ప్రజాశక్తి నిలుస్తుందన్నారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా కోణంలోనే ప్రజాశక్తి ప్రయాణం ఉంటుందన్నారు. ప్రజలిచ్చే ఆర్థిక వనరులతోనే ప్రజాశక్తి పత్రిక పయనిస్తుందన్నారు. దేశ, రాష్ట్ర రాజకీయాలను, పరిస్థితులను ప్రజలకు అర్థమయ్యే రీతిలో ప్రచురించే కార్మిక వర్గ పత్రిక అని కొనియాడారు. ప్రజాశక్తి జనరల్ మేనేజర్ జి.శివరామకృష్ణ, గుంటూరు జిల్లా కన్వీనర్ బి.సుధాకిరణ్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా, బడుగు బలహీన వర్గ ప్రజలను ఆలోచింపజేసేలా వార్తా కథనాలు రాస్తు ప్రజల పక్షాన, కార్మికులకు అండగా ప్రజాశక్తి నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రజాశక్తి పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జిలు, ఎన్.కష్ణ, జి.ప్రేమ్‌సాగర్, సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

300 ట్రాక్టర్లతో అన్నదాత సుఖీభవ ర్యాలీ

ప్రజాశక్తి- మేడికొండూరు

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పరిపాలన ప్రజల వద్దకు వెళుతుందని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ పేరేచర్ల జంక్షన్ నుండి ఫిరంగిపురానికి 300 ట్రాక్టర్లతో మంగళవారం నిర్వహించిన ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు.



ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా జాతీయ లైబ్రేరియన్స్ డే

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని విశదల అడ్డరోడ్డు వద్ద గల ఎన్నారై ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం గ్రంథపాలకుల దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.తిలక్‌బాబు మాట్లాడుతూ గ్రంథాలయాలు అంటే విజ్ఞాన కేంద్రాలని అన్నారు. భావి భారత పౌరులకు ఎంతో అవసరమని చెప్పారు. తమ కళాశాలలో 20 వేలకు పైగా పరిజ్ఞాన, పుస్తకాలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డి.సంజయ్ మాట్లాడుతూ డాక్టర్ రంగనాథన్ జయంతి సందర్భంగా ఈ దినోత్సవాన్ని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. అనంతరం అకడమిక్ డైరెక్టర్ కోట శ్రీనివాస్ మాట్లాడారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. లైబ్రేరియన్ డాక్టర్ రసూల్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీహరి, ఏవో సీతారామయ్య, ఎంబీఏ హెచ్వోడి రెహమాన్, రాఘవరావు, రవికుమార్, భవాని, సౌజన్య, గన్ సైదా పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయంలో రంగనాథన్ జయంతి

ప్రజాశక్తి-గుంటూరు



గ్రంధపాలకుల సమాచార శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్.రంగనాధన్ 133వ జయంతి సందర్భంగా జాతీయ గ్రంథపాలకుల దినోత్సవాన్ని స్థానిక అరండల్‌పేటలోని జిల్లా గ్రంధాలయంలో జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత రంగనాధన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సుబ్బరత్నమ్మ మాట్లాడుతూ షియాలీ రామామత రంగనాథన్ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన భారతీయ గ్రంథాలయ శాస్త్రవేత్త గ్రంథాలయ సమాచారశాస్త్ర పితామహుడు అని అన్నారు. అనంతరం ఇటీవల కానిస్టేబుల్ ఫలితాల్లో ఉద్యోగం పొందిన విద్యార్థులకు సత్కార కార్యక్రమం నిర్వహించారు. గుంటూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చదువుకొని 10 మంది విద్యార్థులు ఉద్యోగం పొందడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ కందుల.ఝాన్సీలక్ష్మి, అసిస్టెంట్ లైబ్రేరియన్ గుంజుపల్లి శ్రీనివాసరావు, గ్రేడు-2లైబ్రేరియన్ కొండా చిన్నపరెడ్డి, లైబ్రేరియన్స్ వేముల విజయకుమార్, ఐవీ దుర్గారెడ్డి, నంద్యాల నాగిరెడ్డి పాల్గొన్నారు.

ఏటుకూరు శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ పితామహుడైన ఎస్.ఆర్.రంగనాథన్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. గ్రంథాలయాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. గ్రంథాలయ నిర్వాహకులు టి.గిరిధర్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కె.రత్తయ్య, ఎన్.రాంబాబు, ఎ.నాగేశ్వరరావు, టి.అప్పారావు పాల్గొన్నారు.

విద్యార్థుల కోసం టీచర్ ఫిక్స్డ్ డిపాజిట్

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని రేవేంద్రపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయిని పద్మశ్రీ మంగళవారం రూ.50 వేలు పోస్ట్ ఆఫీస్ నందు ఫిక్స్ డిపాజిట్ చేశారు. రాబోయే విద్యా సంవత్సరం నుండి పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థిని విద్యార్థులకు డిపాజిట్‌పై వచ్చే వడ్డీని స్కాలర్షిప్‌గా ఇస్తామని ప్రకటించారు.

ఎఎస్ఎన్ ఫార్మసీలో యువజన దినోత్సవం

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక బుర్రిపాలెం రోడ్ ఎఎస్ఎన్ ఫార్మసీ కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ యువజన దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె. వెంకట రమణ మాట్లాడుతూ సమాజంలో మార్పు తీసుకురావడంలో యువత పాత్ర అత్యంత కీలకమని, క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం, నైతిక విలువలు కలిగి ఉండడం, సమాజం పట్ల బాధ్యత ఉండాలని అన్నారు. పూర్వ విద్యార్థుల విజయాలు, సాధనలను విద్యార్థులకు చూపించి, వారిని ప్రేరేపించారు. విద్యార్థులు తమ తమ జీవితంలో ఎదుర్కొన్న సవాళ్లు, సాధించిన విజయాలపై అనుభవాలను పంచుకున్నారు. ఐపిఎ ఎస్ఎఫ్ ఎఎస్ఎన్ మెంటార్ పి.భార్గవి, ఎన్ఎస్ఎస్ 1, 2 విభాగాల ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ టి.జ్యోతిబసు, కె.కళ్యాణ్ చక్రవర్తి,అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి కోర్టు విజయనగరం
G.O.P. 11/2025

Between:
Smt. Vajja Sahiti, W/O. Vajja Phani Siva Sai Krishna, Hindu, aged 25 years, resident of Plot No.7, Employees Colony, Near S.K. Degree College, Vizianagaram, ...PETITIONER
And:
Sri Vajja Phani Siva Sai Krishna, S/o. Srinivasa Rao, Hindu, aged 31 years, R/o. Door No. 13-2-4, Panapadu, Water tank Street, Tenali, Guntur District ....RESPONDENT

పై నెంబరు G.O.P.11/2025 పిటిషన్‌లో పిటిషర్ శ్రీమతి వజ్జా సాహితి తన కుమారుడు చి॥ చైతన్య షణ్ముఖ క్రిష్ణ సంరక్షణకై తన భర్త శ్రీ వజ్జా ఫణి శివ సాయి క్రిష్ణపై పై నెంబరు G.O.P.11/2025 దాఖలు చేసియున్నారు. సదరు కేసులో ప్రిన్సిపల్ జిల్లా జడ్జి, విజయనగరం కోర్టువారు నా కుమారునికి నన్ను సంరక్షకురాలిగా నియమించమని దాఖలు చేసిన పిటిషన్‌లో నా భర్త అయిన వజ్జా ఫణి శివ సాయి క్రిష్ణకు మరియు ఇతరులెవ్వరికైనా సదరు విషయమై పత్రికా ముఖంగా నోటీసు జారీ చేయమని ఆర్డరు వేసియున్నారు. కావున పైన పేర్కొన్న కేసు G.O.P.11/2025 లో కోర్టులో **<u>తే॥ 25-8-2025 ఉదయం సమయం 10-30 నుండి సాయంత్రం 5-00 గంటల</u>** మధ్య వ్యక్తిగతంగా గాని, వకీలు గారి ద్వారా గాని అభ్యంతరములు తెలియపర్చుకోగలరు. లేని ఎడల పిటిషనర్ తరుపున తీర్పు వెలువరించెదరని యావన్మందికి ఇందుమూలంగా తెలియజేయడమైనది.

J.S. Siva Ram,
K.V.R. Sastry,
N. Srilatha,
Advocates, Vizianagaram

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE : CHILAKALURIPET
O.S. 180/2024

Between :
Korivi Krishnaveni .... Plaintiff
Vs
Gumthi Krishna veni and 4 others .... Defendants

To,
D4 : Gumthi Niranjani D/o Nageswara Rao, aged about 25 years, D.No. 32-106, Ragamma palem, Chilakaluripet
D3 : Yalagala Sri Ranjani, W/o Bhargav, aged about 23 years, D.No. 32-106, Ragamma palem, Chilakaluripet.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టువారు మీకు సమన్లు పంపగా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీకు సమన్లు నిమిత్తం ది. 25-8-2025కి వాయిదా వేసివున్నారుసా రోజు ఉదయం 10-30 గం.లకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గానీ, లేదా మీ అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమందు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.
వాయిదాతేది : 25-8-2025

పి. శామ్యూల్‌జాన్,
అడ్వకేట్,
డోర్ నెం. 4-306, నారాయణపురం,
నియర్ అంబేద్కర్ భవన్, చిలకలూరిపేట.
సెల్ : 8886311119, 9866873507

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఒ.యస్.నెం.1613/2022

బిట్వీన్:
పుట్టగుంట సమత ....వాది
మరియు
కొత్తపల్లి గోపి కృష్ణ. ... ప్రతివాది
టు,
కొత్తపల్లి గోపి కృష్ణ, తండ్రి.వీరయ్య, నివాసం: ఫ్లాటు నెం.104,రంజిత గ్రాండ్ అపార్టుమెంటు, రాజేంద్ర నగర్ 2వ లైను, గుంటూరు (సిటీ & జిల్లా).

పై నెంబరు దావాను వాది తనకు రావాల్సిన ప్రామిసరీ నోట్లు బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు పంపించినను మీకు ముట్టనందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ఆర్డరు వేస్తూ ది.01-09-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షముందు విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:01-09-2025

మూలె వెంకట సుబ్బా రెడ్డి,
వాది తరపు అడ్వకేట్,
జిల్లా కోర్టు ఎదురు, గుంటూరు.

డాక్యుమెంట్స్ పోయినవి

బెల్లంకొండ మండలం, నాగిరెడ్డిపాలెం గ్రామ వాస్తవ్యుడనైన కల్లి కృష్ణారెడ్డి అను నేను పొలం రిజిస్ట్రేషన్ కొరకు ది.04-08-2025 సోమవారం రోజున మా ఊరి నుంచి ఆటో ఎక్కి బెల్లంకొండ క్రాస్‌రోడ్డులో దిగి మాచర్ల బస్సు ఎక్కి పిడుగురాళ్ళ రిజిస్ట్రార్ ఆఫీసు దగ్గర దిగాను. ఈ బస్సు ఎక్కే తొందరలో నా పొలం డాక్యుమెంట్స్ వున్న కవర్‌ను ఆటోలో మర్చిపోయాను. డాక్యుమెంట్ నెం. 1566/1997. ఈ డాక్యుమెంట్స్ ఎవరికైనా దొరికిన యెడల నా అడ్రస్‌కు గానీ, ఫోన్ నెంబర్ 99084 89524 కి తెలుపగలరు.

ఇట్లు
కిల్లి కృష్ణారెడ్డి

మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు
ఐ.పి. నెం. 15/2025

తిరుమలశెట్టి సాంబయ్య, S/o రామారావు, యడ్లపాడు గ్రామం, యడ్లపాడు మండలం, పల్నాడు జిల్లా, ...పిటీషనర్
Vs
1. యడ్ల సుభద్ర, W/o నాగేశ్వరరావు, నివాసము తుమ్మలపాలెం గ్రామం, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా
2. కిలారు వెంకట సుబ్బారావు, S/o చిన రాఘవయ్య, నివాసము కొత్త సొలస గ్రామం, యడ్లపాడు మండలం, పల్నాడు జిల్లా.
3. కిలారు నాగేశ్వరరావు, S/o బల్లయ్య, నివాసము కొత్త సొలస గ్రామం, యడ్లపాడు మండలం, పల్నాడు జిల్లా.
4. సాకి శ్రీనివాసరావు, S/o వెంకటేశ్వర్లు, నివాసము కొత్త సొలస గ్రామం, యడ్లపాడు మండలం, పల్నాడు జిల్లా.
5. మల్లినేని ప్రసాద్ S/o పేరయ్య, నివాసము కొత్త సొలస గ్రామం, యడ్లపాడు మండలం, పల్నాడు జిల్లా.
6. కడియం సుబ్బారావు S/o నరశింహరావు, నివాసము అంచులవారిపాలెం గ్రామం, పిడుగురాళ్ళ మండలం, పల్నాడు జిల్లా.
7. ఆర్.రామిరెడ్డి, S/o సుబ్బారెడ్డి, నివాసము బోయపాలెం గ్రామం, యడ్లపాడు మండలం, పల్నాడు జిల్లా.
8. దండా శ్రీనివాసరావు, S/o సుబ్బారావు, నివాసము బోయపాలెం గ్రామం, యడ్లపాడు మండలం, పల్నాడు జిల్లా.
9. పొలిమెరు వెంకటరామిరెడ్డి, నివాసము గనికపూడి గ్రామం, ప్రత్తిపాడు మండలం, పల్నాడు జిల్లా.
10. కిలారు సాంబయ్య S/o కుశలయ్య, నివాసము కొత్త సొలస గ్రామం, యడ్లపాడు మండలం, పల్నాడు జిల్లా.
... ప్రతివాదులు

పై నెంబరు ఐపిలో పిటీషనర్ ని దివాలదారుగా ప్రకటించుకొనుటకు దాఖలు చేసియున్నారు. పై తెలిపిన దాఖలా ది. 19-08-2025వ తేదీన ప్రతివాదుల నోటీసు నిమిత్తం వాయిదా వేయబడి ఉన్నది. ఇందుమూలముగా ప్రతివాదులందరికి తెలియ చేయునది ఏమనగా, పైన ఉదహరించిన తేదీన ప్రతివాదులందరు, పై తెలిపిన కోర్టుకు హాజరు అయ్యి వారి అభ్యంతరములు తెలయజేసుకొనవలసినదిగా తెలియ చేయటమైనది. పై ఉదహరించిన తారీఖున ప్రతివాదులు కోర్టుకు హాజరు కాని యెడల కోర్టువారు ప్రతివాదులకు అభ్యంతరము లేదని భావించి తగు చర్యలు తీసుకొనెదరు.

ఇట్లు
దాసరి చిట్టిబాబు
వై. సురేష్ బాబు
పిటీషనర్ తరపు న్యాయవాదులు,
నరసరావుపేట,
సెల్ నెం. 99080 61232

దావాసమన్లు
IN THE COURT OF THE HON□BLE I ADDL.CIVIL JUDGE (JUNIOR DIVISION)::GUNTUR
O.S.No:1375 / 2019

Between:
Canara Bank,(Erstwhile Syndicate Bank) Mangalagiri Road Branch , Rep.by its Branch Manager. □.. Plaintiff
AND
Devaraj Vijay Raj & Another...Defendants
To,
Devaraj Vijay Raj, S/o.Devaraj, R/o.Door No.7-6-846/132, 9th line, Rajeev Gandhi Nagar, Guntur.

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:15-09-2025న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడు నని తెలియపర్చడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:15-09-2025

సి.నరేంద్రబాబు,
వాది తరపు అడ్వకేట్,
5వలైను బృందావన్ గార్డెన్స్,
గుంటూరు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), నరసరావుపేట వారి కోర్టులో
ఓ.యస్.నెం. 71/2019

బిట్వీన్ :
కూనిశెట్టి నాగ సత్యవాణి ....వాది
వర్సెస్
అమరా వెంకటేశ్వర్లు (లేటు) మరియు ఇతరులు
..... ప్రతివాదులు

To,
D5 : అమరా వంశీ S/o (లేటు) వెంకటేశ్వర్లు, వయస్సు 23 సం॥లు, హిందూ, ప్లాట్ నెం. 501 & 502, సిరి అపార్టుమెంటు, శారదాంబ థియేటర్ వెనుక, ప్రకాష్ నగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా (5వ ప్రతివాది)

పై నెంబరు దావాను వాది ప్రోనోటు బాకీ వసూలు నిమిత్తము మీపై దావా దాఖలు చేయగా సదరు దావాలో శ్రీ కోర్టు వారు మీకు పలుమార్లు సమన్లు పంపగా, మీరు ఉద్దేశ్య పూర్వకంగా తీసుకోనందున, శ్రీకోర్టువారు మీకు ఈ పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు నిమిత్తమై ఉత్తర్వులు జారీ చేసినందున ది.01-09-2025 వ తేదీ ఉ॥ 10-30 ని॥ లకు, మీరు పై కోర్టువారి ఎదుట స్వయముగా గాని లేదా వకీలు ద్వారాగాని హాజరై మీకు ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపు కోవలసినది. లేని యెడల, మీ పరోక్షమందు, చట్ట ప్రకారము తీర్మానము చేయబడునని ఈ పేపర్ పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం.)
వాయిదా తేది. 01-09-2025

శ్రీ పి. రవిశంకర్,
వాది తరుపు అడ్వకేట్ నరసరావుపేట.
సెల్. 9000459359

Suit summons
IN THE COURT OF THE HON□BLE V ADDL.CIVIL JUDGE(JUNIOR DIVISION)::GUNTUR
O.S.No:1001/ 2022

Between:
Canara Bank,(Erstwhile Syndicate Bank) Mangalagiri Road Branch , Rep.by its Branch Manager. □.. Plaintiff
And
Shaik Saleem & Another □□ Defendants
To,
D-1: Shaik Saleem,S/o.Late Madar Babu,R/o.Door No.12-11-573, 2nd line, Ramireddythota, Kothapet, Guntur.
D-2: Shaik Jafer Sharief,S/o.Shaik Saleem,R/o.Door No.12-11-573, 2nd line, Ramireddythota, Kothapet, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:20-08-2025న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడు నని తెలియపర్చడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:20-08-2025

సి.నరేంద్రబాబు,
వాది తరపు అడ్వకేట్,
5వలైను బృందావన్ గార్డెన్స్,
గుంటూరు.

Suit summons
IN THE COURT OF THE HON□BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION)::GUNTUR
O.S.No:989/ 2022

Between:
Canara Bank,(Erstwhile Syndicate Bank) Mangalagiri Road Branch , Rep.by its Branch Manager. □.. Plaintiff
And
Gudisa Santhi Swaroop & Another □ Defendants
To,
D-1: Gudisa Santhi Swaroop, S/o. Babu,R/o.Door No.7-6-55, 4th line, Bongaralabeedu, Guntur,
D-2: Dasi Anil Kumar, S/o. Suresh, R/o.Door No.5-98-61, A.L. College Campus, Brodipet Main Road, Lodge Centre, Guntur .

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:09-09-2025న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడు నని తెలియపర్చడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:09-09-2025

సి.నరేంద్రబాబు,
వాది తరపు అడ్వకేట్,
5వలైను బృందావన్ గార్డెన్స్, గుంటూరు.

రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక కబేళా వంతెన వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఇద్దరు గాయాలపాలయ్యారు. నిలిపి ఉన్న ఇసుక ట్రాక్టరును కారు ఢీకొట్టగా ట్రాక్టరు డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. బాపట్ల జిల్లా కొల్లూరు మండలం పెసర్లంకకు చెందిన సొంటి కర్ణుడు(54) ట్రాక్టరులో ఇసుక తెనాలి తీసుకువచ్చి ఇక్కడ విక్రయించి వెళుతుంటాడు. ఇదే క్రమంలో కర్ణుడు తన ట్రాక్టరును తీసుకువచ్చి చందోలు- తెనాలి రహదారిలో కబేళా వంతెన వద్ద నిలిపి, ట్రెయిలర్ కింద కూర్చుని ఫోన్ చేసుకుంటున్నాడు. పెదరావూరు వైపు నుండి వేగంగా వచ్చిన కారు.. ట్రాక్టర్ ట్రెయిలర్‌ను ఢీకొట్టడంతో ట్రాక్టర్ ముందుకు కదిలి కింద కూర్చుని ఉన్న కర్ణుడి తల మీదకు ట్రెయిలర్ టైరు ఎక్కడంతో తల నుజ్జునుజ్జు అయి అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న ఇద్దరు గాయాలపాలవగా ముందుగా వారిని స్థానికులు తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు, అక్కడ నుండి ప్రవేటు వైద్యశాలకు తరలించారు. త్రీ టౌన్ పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. డ్రైవర్ మృతదేహాన్ని తెనాలి ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బహిరంగ ప్రకటన

గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, బేతపూడి గ్రామం, నియర్ వాటర్ ట్యాంక్, డోర్ నెం 6-193 నివాసి అయిన కోలపల్లి వీర రాఘవయ్య గారి కుమారుడు అయిన **కోలపల్లి రవి శంకర్** గారి ద్వార సంజాయిషి పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా క్లయింట్ అయిన **కోలపల్లి రవి శంకర్ గారు నీలి వీరబ్రహ్మం** గారి వద్ద నుంచి ది.18-03-2021 తేదిన S.R.O. మంగళగిరి నందు ఒక విక్రయ దస్తావేజు ద్వారా రిజిస్టర్ చేసుకున్నాము. సదరు విక్రయ దస్తావేజు రిజిస్టర్ నెం 2224/2021 తేది. 18-03-2021 న రిజిస్టర్ అయినది.

నీలి వీరబ్రహ్మం గారికి **నందం సాంబశివ రావు** గారి వద్ద నుంచి ది.14-07-2017 న విక్రయ దస్తావేజు ద్వారా సదరు డాక్యుమెంట్ నెం 5109/2017, S.R.O. మంగళగిరి నందు రిజిస్టర్ అయినది.

నందం సాంబ శివ రావు గారికి **వెనిగళ్ళ పద్మ** గారి వద్ద నుంచి ది.31-01-2012 న విక్రయ దస్తావేజు ద్వారా సదరు డాక్యుమెంట్ నెం 819/2012, S.R.O. మంగళగిరి నందు రిజిస్టర్ అయినది.

వెనిగళ్ళ పద్మ గారికి **రామనాథం భాస్కర రావు** గారి వద్ద నుంచి ది.01-10-2011 న విక్రయ దస్తావేజు ద్వారా సదరు డాక్యుమెంట్ నెం 8048/2011, S.R.O. మంగళగిరి నందు రిజిస్టర్ అయినది.

రామనాథం భాస్కర రావు గారికి పంది జగన్ మోహన్ రావు, పంది శ్రీనివాస రావు గార్ల వద్ద నుంచి ది.14-05-2009 న విక్రయ దస్తావేజు ద్వారా సదరు డాక్యుమెంట్ నెం 2228/2009, S.R.O. మంగళగిరి నందు రిజిస్టర్ అయినది.

పంది జగన్ మోహన్ రావు, పంది శ్రీనివాస రావు గార్లకి వారి తల్లి అయిన **పంది కృష్ణవేణి** గారి వద్ద నుంచి ది.07-12-2002 న దఖలు సెటిల్మెంట్ దస్తావేజు ద్వారా సదరు డాక్యుమెంట్ నెం 6979/2002, S.R.O. మంగళగిరి నందు రిజిస్టర్ అయినది. **పంది సూర్య ప్రకాశరావు** గారికి సదరు షాపు పూర్వీకుల వలన సంక్రమించినది.

సదరు ఆస్థి వివరాలు గుంటూరు జిల్లా, మంగళగిరి మున్సిపల్, మంగళగిరి తాలుకు 8 వ వార్డ్, డోర్ నెం 8- 704, అసిస్మెంట్ నెం 12528, **సర్వే నెం 245 లో చ.గ. 16.6 లు లేక చ.మీ. 13.94 ర్లు మాత్రమే.**

తదాది నుండి నేటి వరకు సదరు స్థిరాస్తిని నా క్లయింట్ యొక్క సర్వసంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో నిర్వివాదముగా అనుభవించుచు న్నారు. సదరు స్థలములో రేకుల షెడ్డు షాపు నిర్మాణం చేసియున్నాడు. సదరు షాపుకి పన్ను పేరు మార్పు కొరకు శ్రీ మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, కమిషనర్ వారికీ అర్జీ దాఖలు చేసియున్నారు. సదరు ఇల్లుకి గల పాత ఇంటి పన్ను నెం **1023010937 గా కలదు. ప్రస్తుతం పన్నులో వున్న పేరు పంది సూర్య ప్రకాశరావు కలదు,** సదరు పేరు తీసివేసి కొత్తగా నా క్లయింట్ **కోలపల్లి రవి శంకర్** యొక్క ఇంటి పన్ను పేరు మార్చుకొనుటకు గాను డాక్యుమెంట్ అడిగియున్నారు. **పంది సూర్య ప్రకాశరావు** నకు ఏ విధమైన డాక్యుమెంట్ లేని కారణంగా మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ వారు పేపర్ ప్రకటన కోరిన పిమ్మట ఈ బహిరంగ ప్రకటన వేయుచున్నాము.

ఈ ఆస్థి గురించి ఎవరికైన ఏ విధమైన క్లెయిమ్లు గాని, అభ్యంతరములు వగైరాలు గాని, వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోగ శ్రీ మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ వారికి గాని, మరియు ఈ క్రింది అడ్రస్ కు లికిత పుర్వంగా తెలియజేయవలసిందిగా కోరటమైనది.

గడువు లోపల ఎటువంటి అభ్యంతరాలు రాని యెడల షెడ్యూల్ ఆస్థి నిష్కేచి ఆస్తిగా భావించి నా క్లయింట్ **కోలపల్లి రవి శంకర్** నకు అను నా క్లయింట్ యొక్క పేరును మున్సిపల్ కార్పొరేషన్ వారు ఇంటి పన్ను రికార్డ్స్ లో పేరు నమోదు చేయబడును అని ఇందుమూలంగా తెలియజేయుటమైనది.
మంగళగిరి,
తారీఖు : 12-08-2025

బుల్లా చందు, B.Tech, B.L.
బుల్లా రమేష్ బాబు, B.A., L.L.B
అడ్వకేట్ & నోటరి,
గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్
డోర్ నెం:5-517, రాజీవ్ సెంటర్,
మంగళగిరి, గుంటూరు జిల్లా,
సెల్ : 9394076578.

ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి

పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణం, ఇస్లాంపేట, R/D No.13-9-22 కు చెందిన మర్రిపూడి ఈశ్వరమ్మ W/o వెంకయ్య అను నేను యావన్మందికితెలియజేయునది ఏమనగా పై అడ్రస్ లో నాకు చెందిన ఇంటి ఒరిజినల్ డాక్యుమెంట్లను (డి.నెం.346/ 2014) జిరాక్స్ తీయించేందుకు ది. 1-08-2025న ఇంటి నుండి ఆటోలో బస్టాండ్ వైపు వెళు తుండగా మార్గంమధ్యలో ఎక్కడో పడిపోయి నవి. ఎంత వెదికినను దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రెస్ నందు లేదా సెల్ నెం. 8978845231 నందు సంప్రదించ గలరు. సదరు డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికి వాటిని దుర్వినియోగపరిస్తే చట్టప్రకారం నేను తీసుకొను చర్యలకు బాద్యులగుదురని తెలియజేయడమైనది.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్), వినుకొండ
OS No. 138/2022

బిట్వీన్ :
Kalangi Krishna Murthy ....వాది
and
Kunireddy Peda Saida Reddy & others
.... ప్రతివాదులు

To,
D2 : Sk. Kareemullah S/o Sk. Sattar, aged 56 yrs, Occ : Business, R/o Library Road, Marripalem (PO), Guntur (Md) & Dist. పై నెంబరు గల దావా నందు వాది ఎన్నిసార్లు కోర్టువారి ద్వారా సమన్లు జారీ చేసినను ప్రతివాది నెం.2, సదరు దావా సమన్లు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున వినుకొండ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వినుకొండ జడ్జి కోర్టువారు OS No. 138/2022 నందు ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. వాయిదాతేది : 21-8-2025న పై దావాలో మీకు ఎటువంటి ఆక్షేపణలు వున్న యెడల ది. 21-8-2025 ఉదయం 10-30 గం.లకు మీరుగానీ మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనిచో పై దావాలో మీ పరోక్షమున తీర్మానం జరుగునని తెలియజేయటమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ననుసరించి)
వాయిదా : 21-8-2025

ఇట్లు
కె.పూర్ణయ్య,
కె.నాగలక్ష్మి
న్యాయవాదులు, వినుకొండ.

Suit Summons
IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION):: VINUKONDA
O.S.No.379/2023

Between:
ICICI BANK Ltd,Lakshmipuram, Guntur,Rep.by it's Power of Attorney Holder .... Plaintiff
And
Chelli Siva Kumari & Another
....Defendants
To,
D-1: Chelli Silva Kumar, S/o.Sundara Rao,
D-2: Chelli Mery, W/o.Silva Kumar,Both are R/o.Door No.2-81/A, Kanamarlapudi Village, Savalyapuram Mandal, Palnadu - 522646.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:19-08-2025న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని తెలియపర్చడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:19-08-2025

K.P.LAW FIRM
B.S.R.K.PRASAD,
Advocate for Plaintiff,
4/2 Arundel Pet, Guntur.

పొగాకు కొనుగోళ్ల వేగం పెంచండి

కొనుగోళ్లు లేక 20 వేల క్వింటాళ్లు నిల్వలున్నాయంటున్న రైతులు

నల్లబర్లీ పొగాకు సాగుపై నిషేధం..

వరి-వాణిజ్య పంటల సాగుపై రైతులే మల్లగుల్లాలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మార్కెఫెడ్ ద్వారా ప్రభుత్వం 12 వేల క్వింటాళ్ల పొగాకును రూ. 6, 9, 12 వేలకు నాణ్యత ప్రమాణాల మధ్య కొనుగోళ్లు చేస్తే ప్రైవేటు వ్యక్తులు 20 వేల క్వింటాళ్లను రూ.3, 3500ల చొప్పున కొనుగోలు చేశారు. ఐటిసి జిపిఐ ఇతరులు 15వేల క్వింటాళ్లను రూ. 9, 12 వేల చొప్పున కొనుగోలు చేశారు. మండల స్థాయిలో సుమారు 20వేల క్వింటాళ్ల దాకా నిల్వ ఉందని రైతులు వాపోతున్నారు. ఈ క్రాఫ్ ద్వారా నమోదు చేసుకున్న మరి కొంత మంది రైతులు సెల్‌ఫోనులో వచ్చే మెసేజ్ల కోసం ఎదురు చూస్తూనే ఉన్నామంటున్నారు. మెసేజ్ వచ్చిన వారు ఇన్ని చెక్కులు మాత్రమే తెచ్చుకోవాలని నిబంధన పెడుతున్నారని రైతులు వాపోతున్నారు. రైతుల నుంచి నేరుగా ప్రభుత్వం తరపున కొనుగోలు చేస్తున్నామని చెబుతూనే అది బాగోలేదు, ఇది బాగోలేదు, నీటి శాతం ఎక్కువగా ఉందని తిప్పి పంపటం సమంజసం కాదంటున్నారు. వాటికి కూడా ఎంతో కొంత రేటు ఇవ్వాలని కోరుతున్నారు. ఇప్పటికైనా మార్క్‌ఫెడ్ వేగం పెంచి 10, 15 రోజుల్లో మండల, నియోజకవర్గంలోని పొగాకు నిల్వలను కొనుగోలు చేయాలనీ, వర్షాకాలంలో పంటను కాపాడలేక పోతు ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. పంటలను ప్రోత్సహించిన ప్రైవేటు కంపెనీల ఉద్యోగులు కొనుగోలు దగ్గరకు వచ్చేటప్పటికి ముఖం చాటేశారు. ప్రభుత్వం కూడా మార్కెఫెడ్ ద్వారా రవాణా ఛార్జీల ఇచ్చి కొనుగోలు చేసి ఆదుకుంటామని కొనుగోలు ప్రారంభించి ప్రైవేటుగా కంపెనీ వారితో కుమ్మక్కై తమను నట్టేటముంచారని రైతులు వాపోతున్నారు. అప్పు తీర్చేదారి లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. గతంలో మండలంలో 500 ఎకరాలలో సాగు చేసిన నల్లబర్లీ పొగాకును పోయిన యేడాది ఒక్కసారిగా 5500 ఎకరాల్లో సాగు చేశారు. ఈ ఏడాది పొగాకు సాగు నిలిపి వేసిన నేపథ్యంలో ఏ పంట సాగు చేయాలనే విషయమై వ్యవసాయ శాఖ నుంచి రైతులకు స్పష్టత లేదు. దానికి తోడు రైతులు సాగు చేసిన ఏ పంటకూ తగిన మద్దతు ధర లభించలేదు. ఇందుకు గల కారణాల ను పరిశీలించి రైతులకు మేలు జరిగేలా వ్యవసాయ ప్రణాళిక రూపొందించటం లేదు. మార్కెట్లో వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా రైతులు ఎలాంటి పంటలు సాగు చేయాలనే విషయమై దిశానిర్దేశం లేదు. దీంతో వ్యవసాయాన్నే నమ్ముకున్న రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. రైతులు అధిక పెట్టుబడితో పత్తి, మిర్చి సాగు చేస్తున్నారు. ప్రత్తిని గులాబీరంగు పురుగు, మిరపపంటను తెగుళ్ల ఆశించడంతో దిగుబడులు గణనీయంగా తగ్గిపోయాయి. ఈ నేపథ్యంలో వ్యవసాయ సీజన్లో ఎలాంటి పంటలను సాగు చేయాలనే విషయమై నిర్దిష్టమైన సలహాలతో పాటు మేలైన అధిక దిగుబడి నిచ్చే విత్తనాలనూ ప్రభుత్వం సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.


నిరసన తెలుపుతున్న ప్రెస్‌క్లబ్ సభ్యులు

దోషులను అరెస్టు చేయాలని నిరసన

ప్రజాశక్తి - అచ్చంపేట

అచ్చంపేట మండలంలో ప్రజాశక్తి విలేకరి గుంజి రవి కుమార్ ఇంటిపై దాడికి పాల్పడిన దోషులను వెంటనే అరెస్టు చేయాలంటూ అచ్చంపేట ప్రెస్‌క్లబ్ వద్ద మంగళవారం నిరసన చేపట్టారు. కార్యక్రమంలో అచ్చంపేట ప్రింట్, మీడియా అధ్యక్షులు ఎస్.సింహారాయలు మాట్లాడుతూ ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం పాటు పడే వారే జర్నలిస్టు అనీ, అటువంటి వారిపై భౌతిక దాడులు చేయటం దారుణం అన్నారు. దాడులు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలంటూ ఆయన డిమాండ్ చేశారు అనంతరం తహశీల్దార్ కె.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. నిరసన కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు రమేష్, సతీష్, జానీ, ప్రభాకర్, ప్రకాష్, కోటిసత్యం, నరసింహారావు, మహేష్, వామపక్ష నాయకులు జి.రవిబాబు, హనుమంతరావు, ఎస్.ఏడుకొండలు, షేక్ మస్తాన్, బుజ్జి, ఆర్. వెంకటేశ్వర్లు విలేకరులకు మద్దతు తెలిపారు.


రాష్ట్రస్థాయిలో పోటీలో పతకాలు సాధించిన చెస్ క్రీడాకారులు

రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన చెస్ కీడాకారులు

ప్రజాశక్తి - మాచర్ల

రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పల్నాడు జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. గుంటూరులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ఆదివారం 6వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్- 2025 పోటీలు జరిగాయి. ఇందులో రాష్ట్రవ్యాప్తంగా 200 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు ఈ టోర్నమెంట్లో పల్నాడు జిల్లా మాచర్లకు చెందిన పల్నాడు చెస్ అకాడమీ క్రీడాకారులు అన్ని వయసు విభాగాలలో సత్తా చాటి బహుమతులు సాధించారు అండర్-6 లో జోషువా మ్యాగ్నస్, యు-10 లో మేఘశ్రీ కోమలి, నీల్ ప్రజ్ఞాన్, ధన్విన్,కేదార్ ఆద్య, యు-12లో సాత్విక్, లాలిత్యా, అక్షయ, యు-14లో శాల్నీ మోజెస్,హేమశ్రవి, అండర్-16లో భార్గవ్ శ్రీనివాస్‌నాయక్ పతకాలు సాధించారు. అన్ని వయసు విభాగాలలో మొత్తం 11మంది బహుమతులు సాధించారని, రాష్ట్రస్థాయి టోర్నమెంట్లో ఇన్ని బహుమతులు రావటం పల్నాడు జిల్లాకే గర్వకారణమని పల్నాడు చెస్ అకాడమీ కోచ్ కిరణ్ తెలిపారు.

నేర రహిత సమాజం కోసం కృషి చేయండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

నేర రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని సత్తెనపల్లి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వి.విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. సెప్టెంబర్ 13 తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ విజయవంతంపై న్యాయమూర్తులు పోలీస్ అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సత్తెనపల్లి పట్టణంలోని మార్కెట్‌యార్డ్ ఆవరణలో ఉన్న సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాల్లో సత్తెనపల్లి న్యాయస్థానం పరిధిలోని ఆయా పోలీసు స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలతో మాట్లాడారు. ముందుగా ఆయా స్టేషన్లలో ఉన్న రాజీ పడదగిన కేసులు ఎన్ని ఉన్నాయని వివరాలు తెలుసుకున్నారు. ఆయా స్టేషన్ల పరిధిలో ఉన్న కాంపౌండబుల్ నేరాల కేసులన్ని ఎక్కువగా వచ్చే లోక్‌అదాలత్ పరిష్కరించాలని న్యాయమూర్తి సూచించారు. సమీక్షలో న్యాయమూర్తులు తౌషిద్‌హుస్సేన్, జే. సుజిన్‌కుమార్, సత్తెనపల్లి డిఎస్‌పి ఎంహనుమంతరావు, ఆయా స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

ఆధునిక వ్యవసాయంతో ఆర్థిక ప్రగతి

ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

ఆధునిక వ్యవసాయంతోనే రైతు ఆర్థిక ప్రగతి సాధ్యమని, ఉద్యాన పంటల సాగు దిశగా రైతుల్లో అవగాహన పెంపొందించి ప్రోత్సహించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు కోరారు. మంగళవారం ఏనుగుపాలెం రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ యార్డు లో జరిగిన ఫెర్టిలైజర్స్ డీలర్లు, సహకార సంఘాల సీఈఓల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రైతు ఆర్థిక ప్రగతి ద్వారానే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. మన ప్రాంతంలో 1.30 లక్షల ఎకరాలు సాగు భూమి ఉందని, దానిలో ఈ ఏడాది 14వేల ఎకరాల్లో పండ్ల తోటల సాగుకు ప్రోత్సహించాలని కోరారు. పండ్ల తోటల సాగుతో ఎకరాకు రూ.లక్ష ఆదాయం పొందవచ్చని, ఉద్యాన సాగు పంటలకు ప్రభుత్వం డ్రిప్ ఇరిగేషన్, రాయితీలు అందిస్తుందని రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈనెల 19వ తేదీన వినుకొండ మార్కెట్‌యార్డులో మెగాకిసాన్ మేళ జరుగుతుందని,


కిసాన్ మేళా ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ఆధునిక వ్యవసాయం-ఆర్థిక ప్రగతి అనే అంశంపై రైతులకు అవగాహన సదస్సు జరుగుతుందని, ఆచార్య ఎన్జీరంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ నుంచి సైంటిస్టులు హాజరై సలహాలు సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. మెగా కిసాన్ మేళాకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవి, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, కలెక్టర్, వ్యవసాయ, ఉద్యానవన శాఖలతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, ప్రజా ప్రతినిధులు, ఫర్టలైజర్స్ అసోసియేషన్, నాయకులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.


ర్యాలీలో పాల్గొన్న సహకారశాఖ అధికారి, ఇతరులు

సమాచార హక్కు అవగాహనపై ర్యాలీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సమాచార హక్కుపై ప్రజలకు, సహకార సంఘాల సభ్యులకు, సాధారణ యువతకు అవగాహన కల్పించే ఉద్దేశం తో పల్నాడు జిల్లా సహకార శాఖ అధికారి ఎం. నాగరాజు ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ సమాచార చట్టం 2005 న్యాయబద్ధంగా పోరాడే ప్రజలకు బలమైన ఆయుధమని ఆ చట్టాన్ని సమాజ శ్రేయస్సు దృష్ట్యా ఉపయోగించాలని, చట్టంలో ఉన్న ప్రాథమిక సూత్రాలను అందరూ అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ ఉద్దేశంతోటే ఈ బహిరంగ ప్రదర్శనను చేపట్టామని తెలిపారు. డివిజనల్ సహకార అధికారి కె.తిరుపతయ్య మాట్లాడుతూ సమాచార హక్కు స్ఫూర్తిని అర్థం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ సహాయంతో నడిచే ఏ సంస్థ అయినా సమాచార హక్కు చట్టం వర్తిస్తుందని తెలిపారు. ప్రభుత్వ నిధులతో, నాబార్డ్ నిధులతో నడిచే ఎయిడెడ్ సంఘాలన్నిటికి సమాచార హక్కు చట్టం వర్తిస్తుందని తెలిపారు. నరసరావుపేట సబ్ డివిజన్ అధికారి స్వర్ణ చినరామిరెడ్డి, గురజాల సబ్ డివిజన్ అధికారి ఎస్.కె రహమతుల్లా, సత్తెనపల్లి అధికారి రజిని, వినుకొండ అధికారి పి. వెంకటేశ్వర్లు, కార్యాలయ అసిస్టెంట్ రీ రిజిస్ట్రార్లు జెపిడి టాండన్, కె.అంజమ్మ కార్తీక్, రోహిణి ,రవికుమార్, పి.శ్రీనివాసు, ప్రభుకరణ్, డి.రవి, అన్నవరం సెక్రటరీ డి శ్రీనివాసరావు ఇక్కుర్రు సెక్రటరీ కె శ్రీనివాస

పేదలకు ఆసరా సీఎం సహాయనిధి

ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

పేద కుటుంబాలకు ఆసరా సీఎం సహాయనిధి అని ప్రభుత్వ చీఫ్‌విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు తెలిపారు. మంగళవారం పట్టణంలోని చీఫ్ విప్ కార్యాలయంలో బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గతంలో మరే ప్రభుత్వం ఇవ్వనంతస్థాయిలో సీఎం చంద్రబాబు నాయుడు సీఎంఆర్ఎఫ్ ద్వారా నిధులు కేటాయించి బాధిత పేద కుటుంబాలను ఆదుకుంటున్నారని అన్నారు. మంగళవారం 89 మంది బాధిత కుటుంబాలకు 63 లక్షల 19వేలు సీఎం సహాయనిధి చెక్కులు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నాగ శ్రీనురాయల్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

విత్తన కొనుగోలుకు బిల్లులు తప్పనిసరి

ప్రజాశక్తి - రెంటచింతల

నర్సరీలకు సంబంధంచి విత్తనాలను అధీకృత డీలర్ వద్దనే కొనుగోలు చేసి వాటికి తగిన బిల్లులు చూపించాలని ఉద్యానవన శాఖాధికారి మోహన్ అన్నారు. మండల కేంద్రమైన రెంటచింతలలోని పరిసర ప్రాంతాల్లో నర్సరీలను మంగళవారం ఆయన పరిశీలించారు. 2010 నర్సరీ యాక్ట్ ప్రకారంప్రతి నర్సరీ తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవడంతో పాటు లైసెన్సు, షెడ్‌నెట్ ఉండాల్సిందేనని తెలిపారు. కోక్‌పిట్‌లో ట్రైకోడెర్మా విరిడి, సుడోమోనోస్ ఫ్లోరసెన్స్ బాగా కలపాలన్నారు. విత్తనాలకు సంబంధించిన రిజిస్టర్, సేల్ రిజిస్టరు తనిఖీలకు ప్రొటెక్షన్ రిజిస్టర్ తప్పక మెయింటినెన్స్ చేయాలని ఆదేశించారు.

అన్నదాత సుఖీభవ పోర్టల్‌లో నమోదు చేసుకోండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

అన్నదాత సుఖీభవ అర్హత కలిగి ఉండి అర్హుల జాబితాలో లేనివారు రైతు సేవా కేంద్రంలో అన్నదాత సుఖీభవ పోర్టల్లో రైతుల వివరాలు నమోదు చేయించుకోవాలని సత్తెనపల్లి మండల వ్యవసాయ అధికారి బి.సుబ్బారెడ్డి రైతులకు సూచించారు. సత్తెనపల్లి మండలంలోని నందిగామ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రత్తి పైరులో తామరపురుగు గమనించామనీ, దీని నివారణకు ఎసిఫేట్ 350 గ్రాములు లేదా ఏసిటామిప్రిడ్ లేదా థైయోమిథాక్సమ్ 40 గ్రా. లేదా పిప్రోనిల్ 400 మీ.లీ 200 లీటర్ల నీటిలో కలిపి పది రోజులకు మందులను మార్చుతూ పిచికారీ చేయాలనీ ప్రతి పంటచుట్టూ జొన్న లేదా మొక్క జొన్న కంచే పంటగా 2-3 వరసలు నాటినట్లైతే రసం పీల్చే పురుగులను ఆశించకుండా నివారించవచ్చని సూచించారు. వరి పంటను సాగు చేసే రైతు కట్టాల్సిన ప్రీమియం ఎకరాకు రూ. 80/బి పంట దిగు బడి తగ్గినట్లయితే దాని ఆధారంగా బీమా మొత్తం రూ.40000/బి పొందవచ్చని తెలిపారు. వరి పంటను సాగు చేసే రైతులు ఆగస్టు 15, 2025 లోపు పంటల బీమా కొరకు ప్రీమియం చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో నందిగామ గ్రామ నాయకులు తాతినేని సాంబశివరావు , ఆళ్ల అనంత కోటేశ్వరరావు రైతులు పాల్గొన్నారు.

జగన్‌ను అవమానపరిచేందుకే ఉప ఎన్నికలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జగన్మోహన్‌రెడ్డిని అవమానపరచాలనే ఉద్దేశంతో టిడిపి కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్టలో ఉప ఎన్నికలను నిర్వహించిందని వైసిపి పల్నాడు జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పులివెందులలో గెలిచామని చెప్పడం కోసమే ఈ ఎన్నికలను అప్రజాస్వామ్యంగా నిర్వహించారన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఉపఎన్నికల తీరుపై మండిపడ్డారు. నరసరావుపేట పట్టణంలోని వైసిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికలను, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందనీ, అందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ వత్తాసు పలుకుతోందని ఎద్దేవా చేశారు. టిడిపి నాయకులు, పోలీసులు కుమ్మక్కై పోలింగ్‌బూత్‌లో ఉన్న ఏజెంట్లను బయటకు పంపడం 3500 మంది ఓటర్లు ఉన్న గ్రామంలో పోలింగ్ బూతులను నిబంధనలకు విరుద్ధంగా 5కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాలకు మార్చడం, ఎన్నికల కమిషన్ చోద్యం చూడటం బాధాకరమన్నారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా పోలింగ్ బూతులు రెండు కిలోమీటర్ల పరిధిలో ఉండాలన్న ఎలక్షన్ కమిషన్ నిబంధనలను తుంగలో తొక్కారన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డిని, సతీష్‌రెడ్డిని గృహ నిర్బంధం చేయడం తగదన్నారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డి, బీటెక్ రవి పోలింగ్‌బూత్‌లలో చొరబడి రిగ్గింగ్‌కు పాల్పడ్డారన్నారు. జమ్మలమడుగు ఇతర నియోజకవర్గాల నుంచి వచ్చిన టిడిపికి చెందిన వ్యక్తులు దొంగ ఓట్లు వేశారన్నారు. జమ్మల మడుగు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మధు సైతం దొంగ ఓటు వేశారన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు సజావుగా జరగాలంటే టి.ఎన్ శేషన్ లాంటి ఎన్నికల కమిషనర్ తిరిగి రావాలన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవాలను సజావుగా నిర్వహించాలి

ప్రజాశక్తి-గుంటూరు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సజావుగా కొనసాగేలా అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో జేసీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో జరిగే వేడుకల్లో రాష్ట్ర మానవవనరులు అభివద్ధి, సాంకేతిక పరిజ్ఞానం, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, ఆర్‌టిజి శాఖల మంత్రి నారాలోకేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారన్నారు. అందుకు తగిన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అతిథులకు సీటింగ్, విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలతో శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. స్టాల్స్ వద్ద ప్రజలు కొనుగోలు చేయడానికి సరిపడ ఉత్పత్తులు అందుబాటులో వుంచుకోవాలన్నారు. వాతావరణ శాఖ సూచనల మేరకు రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం వున్నందున గ్రౌండ్‌లో వాహనాలకు , ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చిప్స్ , కంకర పోసి తగిన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. హర్ ఘర్ తీరంగా కార్యక్రమంలో భాగంగా ఈ నెల 14 వ తేదీ మధ్యాహ్నం గట్టిపాడు రైల్వే గేట్ నుండి 9 అడుగుల వెడల్పు , పది కిలో మీటర్ల పొడవు జాతీయ జెండాతో ర్యాలీ చేపట్టడం జరుగుతుందని , ఈ ర్యాలీ లో అందరు పాల్గొనాలని కోరారు. సమావేశంలో డిఆర్‌ఒ ఎన్‌ఎస్‌కె.ఖాజావలి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, ఆర్ డి ఓ కే. శ్రీనివాసరావు , ఎఆర్ అడిషనల్ ఎస్పీ హనుమంతు , జెడ్పీ సిఇఒ జ్యోతిబసు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జేసీ భార్గవ్‌తేజ



పుస్తక పఠనంతోనే విజ్ఞానం : విసి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ లైబ్రరీలో డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ 133వ జన్మదినం సందర్భంగా గ్రంథాలయ అధికారులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విసి ఆచార్య గంగాధరరావు మాట్లాడారు. డాక్టర్ ఎస్ ఆర్. రంగనాథన్ జీవితాన్ని విద్యార్థులు, పరిశోధకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. యూనివర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ కె రత్నశీలామణి మాట్లాడుతూ లైబ్రరీలో చాలా మంచి ఇంగ్లీష్ జర్నల్స్ ఉన్నాయనీ ఈ జర్నల్ విద్యార్థులకు పరిశోధకులకు చాలా ఉపయోగపడతాయి అని తెలియజేశారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. సింహాచలం మాట్లాడుతూ లైబ్రరీ అనేది ఒక నాలెడ్జ్ సేకరణ కేంద్రం అని అంటూ లైబ్రరీకి కావలసిన మౌలిక సదుపాయాలు అన్ని సమకూర్చుతున్నామని తెలియజేశారు.



వర్సిటీలో న్యాయ విద్యార్థులకు మూట్ కోర్ట్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచరణాత్మక న్యాయవిద్యకు మూల స్తంభంగా పరిగణించబడే మూట్ కోర్ట్ న్యాయవిద్యలో విద్యాపరమైన వ్యాయామాన్ని సృష్టిస్తుందని హైకోర్టు న్యాయవాది డాక్టర్ చింతా రామకోటి రెడ్డి అన్నారు. మంగళవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డిపార్ట్మెంట్ ఆఫ్ లీగల్ స్టడీస్ ఆధ్వర్యంలో ఎల్.ఎల్.బి హానర్స్ విద్యార్థులకు మూట్ కోర్టు పై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షురాలుగా వ్యవహరించిన హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ విజయలక్ష్మి మాట్లాడుతూ తరగతిలో అభ్యాసం మరియు చట్టపరమైన అభ్యాసం యొక్క వాస్తవికతల మధ్య అంతరాన్ని ఈ మూట్ కోర్ట్ తగ్గిస్తుందని వివరించారు. ఇక్కడ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఈనెల 14వ తేదీ అంతర్గత పోటీలు నిర్వహించి విజేతలను వైజాగ్ లో జరిగే మూట్ కోర్ట్ కాంపిటీషన్లకు పంపిస్తామన్నారు. శిక్షణలో భాగంగా న్యాయ విద్యార్థులు న్యాయ సమస్యను ఎలా విశ్లేషించాలి, విస్తృతమైన చట్ట పరిశోధన ఏ విధంగా నిర్వహించాలి, కేసు యొక్క బ్రీఫ్ (జ్ఞాపికలు) రాత పూర్వకంగా సిద్ధం చేసి వాటిని ఎలా సమర్పించాలి అనేక విషయాలపై చింతా రామ కోటిరెడ్డి సవివరంగా తెలియజేయడం జరిగింది. అనంతరం రామకోటిరెడ్డిని హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ ఎస్ విజయలక్ష్మి, అధ్యాపక బృందం డాక్టర్ పి వెంకటరమణ, డాక్టర్ ఎస్ చంద్రశేఖర్, డాక్టర్ ఘంటా సతీష్ కుమార్, డాక్టర్ చెన్నం సురేష్, డాక్టర్ కే శివరాం, డాక్టర్ జ్యోతి సంపూర్ణ, అభిలాష్ గోపీనాథన్, చెన్నారావు తదితరులు సన్మానించారు.

కళాశాల అభివృద్ధిలో సుబ్బారావు పాత్ర మరువలేనిది

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక టిజెఎస్ కాలేజి ఫౌండర్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సుబ్బారావు 91వ జయంతి మంగళవారం కళాశాలలో నిర్వహించారు. కళాశాల పూర్వ విద్యార్థులు, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, మాజీ మంత్రి ప్రతిభా భారతి, పలువురు ప్రముఖులు హాజరై సుబ్బారావు చిత్రపటానికి నివాళి అర్పించారు. కళాశాల రెండవ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డిఎఆర్ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తాను కళాశాలలో చదువుతున్నప్పుడు సుబ్బారావు ప్రిన్సిపాల్‌గా ఉన్నారని, ఆ సమయంలోనే విద్యార్థి నాయకుడిగా రాజకీయంగా ఎదగటానికి బీజం పడిందన్నారు. 25 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఏకధాటిగా కొనసాగుతూ మంత్రిగా పనిచేయటానికి ప్రిన్సిపాల్ సుబ్బారావు సహకారం ఎంతో తోడ్పడిందన్నారు. ప్రతిబా భారతి మాట్లాడుతూ కార్యదక్షత, నిబద్ధత కళాశాల నుండి నేర్చుకున్నానని, తన జీవితంలో ప్రతి ఎదుగుదలలో సుబ్బారావు మార్గదర్శనం ఎంతో ఉపయోగపడిందన్నారు. కళాశాల అధ్యక్షులు పోలిశెట్టి శ్యాంసుందర్ మాట్లాడుతూ తెల్లాకుల జాలయ్య, పోలిశెట్టి సీతారామాంజనేయులు స్థాపించిన కాలేజి నేడు దినదినాభివృద్ధి చెంది అటానమస్‌గా దిశగా పయనిస్తుందన్నారు. కాలేజీ సెక్రెటరీ కె.వి.బ్రహ్మం మాట్లాడుతూ తన హయంలో నాక్ గుర్తింపు సాధించి, అటానమస్ దిశగా వెళ్లటం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో వడ్లమాని రవి, మద్ది వెంకటేశ్వరరావు, బి.శ్యాంసుందరం, మొదటి మహిళా ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాధాబాయి, ఫౌండర్ సెక్రెటరీ, కరస్పాండెంట్ డాక్టర్ జి.వి.కృష్ణారావు, ప్రిన్సిపాల్, డాక్టర్ బివిహెచ్.కామేశ్వర శాస్త్రి, పీజీ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కన్నా లక్ష్మీనారాయణ

రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో భాష్యం విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

భాష్యం విద్యార్థులు చదువులోనే కాకుండా ఇతర రంగాల్లో సైతం తమ ప్రతిభను కనబరుస్తూ ఉన్నతంగా రాణిస్తున్నారని భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. మంగళవారం భాష్యం మెయిన్ క్యాంపస్‌లో చదరంగంలో విశేష ప్రతిభ కనబరిచిన భాష్యం జూనియర్ కాలేజి విద్యార్థిని ఆమంచి, నాగశివసాయిదివ్యను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ క్నైట్స్ కాస్టిల్ చెస్ అకాడమీ వారిచే అమరావతి లాంలో ఈనెల 10న నిర్వహించిన ఓపెన్ అండ్ గరల్స్ చెస్ ఛాంపియన్‌షిప్ 2025 చదరంగం పోటీల్లో అండర్ 16 బాలికల విభాగంలో నాగశివసాయిదివ్య రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి కైవసం చేసుకుందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



నాగశివసాయిదివ్యను అభినందిస్తున్న భాష్యం రామకృష్ణ

రెండో రోజుకు బిఎస్‌ఎన్‌ఎల్ ఉద్యోగిని దీక్ష

ప్రజాశక్తి-తెనాలి : బిఎస్‌ఎన్‌ఎల్ కస్టమర్ సర్వీస్ సెంటర్ ను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టొద్దని ఆ శాఖ రెవెన్యూ ఇన్స్పెక్టర్ పద్మావతి బిఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహారదీక్ష మంగళవారం రెండో రోజుకు చేరింది. ఉన్నతాధికారులు స్పందించేవారకూ దీక్ష కొనసాగిస్తానని ఆమె స్పష్టం చేశారు. సోమవారం అర్ధరాత్రి 12 గంటల వరకు నిరాహారదీక్ష చేసినా అధికారుల నుంచి స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను చేస్తున్న న్యాయపోరాటం వెనుక అధికారుల కుట్ర ఉందన్నారు. దీనిపై డిఇ ఆపరేషన్స్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సంస్థ పాలసీకి అనుగుణంగా నిర్ణయాలు అమలు జరుగుతాయని, వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం ఉన్నా అధికారులు దృష్టికి తేవాలని, ఆందోళనలు, నిరసనలు తగవని హెచ్చరించారు.

ఆదాయ పరిమితిని సవరించాలి : కేసన

ప్రజాశక్తి - మంగళగిరి : గతంలో రూ.6.5 లక్షలున్న ఓబీసీల క్రీమీలేయర్ ఆదాయ పరిమితిని, 2017లో రూ:8 లక్షలకు పెంచి, తిరిగి 2026 వస్తున్నా ఈనాటికీ సవరించకపోవడం అన్యాయమని, పాలకులు వెంటనే సవరించి చిత్తశుద్ధిని చాటుకోవాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు డిమాండ్ చేశారు. స్థానిక మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, సాంఘికంగా- విద్యాపరంగా వెనుకబడి ఉన్న ఓబీసీల సమగ్రాభివృద్ధికి మండల్ కమిషన్ విద్యా- ఉద్యోగాలలో 27 శాతం రిజర్వేషన్లు సిఫారసు చేసిందన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం ఆ రిజర్వేషన్ల అమలుకు క్రీమీలేయర్ పేరిట ఆదాయపరిమితిని విధించడం అన్యాయమని, దాన్ని తొలగించాలని దశాబ్దాలుగా ఓబీసీ సంఘాలు ఉద్యమిస్తూనే ఉన్నాయన్నారు. క్రీమీ లేయర్ నిబంధన ఉన్నప్పటికీ నిర్దుష్ట కాల పరిమితితో- పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా, ఆదాయ పరిమితిని పదేళ్లయినా సవరించక పోవడం దుర్మార్గమన్నారు. క్రిమిలేయర్ ఆదాయ పరిమితిని కనీసంగా రూ 16 లక్షలకు సవరించాలని కోరుతున్నామన్నారు.

252 రోజులకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి: తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 252 వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో వై రమాదేవి, ఎస్.కె ఇమాంబి, వి కాశ మ్మ, ఎం మరియ మ్మ, కే ఏడుకొండలు కూర్చున్నారు. దీక్షలు యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, వై సాంబయ్య, పిచ్చయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఎన్నికల సందర్భంగా ఈ ప్రాంతానికి వచ్చి నప్పుడు ఇచ్చిన మీ మేరకు సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే సుభాని, వై యహెూశోవ, బి అంకయ్య, కే అగ్గయ్య, ఎం శివకుమారి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుల హర్షం

ప్రజాశక్తి-మంగళగిరి : కల్లుగీత కార్మికులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న చేయూతపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో పీఎం మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ పేర్లపై నియోజకవర్గ గౌడ సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా మాజీ కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ తాతా జయప్రకాశ్ నారాయణ, రాష్ట్ర తెలుగునాడు గీతకార్మిక సంఘం అధ్యక్షులు రేఖా సుధాకర్, నియోజకవర్గ గౌడ సంఘం అధ్యక్షులు, బీసీ సెల్ అధ్యక్షులు మాట్లాడారు.

ఆర్కా హాస్పిటల్‌లో స్కాల్ప్ కూలింగ్ టెక్నాలజీ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరులోని ఆర్కా హాస్పిటల్‌లో క్యాన్సర్ రోగుల చికిత్స లో మరో ముంద డుగు వేస్తూ స్కాల్ప్ కూలింగ్ టెక్నాలజీని మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వి.సుందరాచారి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. హాస్పిటల్ డైరెక్టర్ పవన్ రాఘవరెడ్డి మాట్లాడుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ టెక్నాలజీ ప్రత్యేకమైన స్కాల్ప్ కూలింగ్ పరికరం ద్వారా తల చర్మం ఉష్ణోగ్రతను నియంత్రించటం ద్వారా కీమోథెరపి వల్ల కలిగే జుట్టురాలడాన్ని గణనీయంగా తగ్గిస్తుందని, అంతే కాకుండా తిరిగి జుట్టు పెరగటానికి ఉపయోగపడుతుందని చెప్పారు. క్యాన్సర్ రోగులు తమ రూపాన్ని నిలబెట్టుకోవటం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. రోగులకు ఎటువంటి నొప్పి లేకుండా, కీమోథెరపి సెషన్‌తోపాటు అమలు చేయొచ్చన్నారు.రాష్ట్రంలోనే ఈ సాంకేతికత మొదటిసారిగా అందుబాటులోకి వచ్చిందన్నారు. ఇది ప్రపంచ వ్యాప్తంగా అత్యుత్తమ ఫలితాలను ఇస్తుందన్నారు. రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రాజునాయుడు మాట్లాడుతూ కీమోథెరపి చికిత్సలో జుట్టు రాలటం ఒక పెద్ద మానసిక సమస్యగా ఉంటుందని, ఈ సాంకేతికత ద్వారా రోగుల ఆత్మ విశ్వాసాన్ని పెంపొంది ంచవచ్చన్నారు. డాక్టర్ సుందరాచారి మాట్లాడుతూ ఇది కేవలం ఒక యంత్రం కాదని, భావోద్వేగ రక్షణ కవచమని చెప్పారు. కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ హేమంత్ మాకినేని, డాక్టర్ ఎం.హిమని, డాక్టర్ మద్ది శరత్‌కుమార్ పాల్గొన్నారు.



ప్రారంభోత్సవంలో పాల్గొన్న డాక్టర్ సుందరాచారి

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి రూరల్ మండలం కంచర్లపాలెం గ్రామంలో నిర్మించనున్న బిటి రోడ్ల పనులకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శంఖుస్థాపన చేశారు. కంచర్లపాలెం, తేలప్రోలు, అత్తోట గ్రామాలను కలుపుతూ 1.3 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు. తెనాలి నియోజకవర్గ పరిధిలో 11 గ్రామాల అభివద్ధికి రూ 7.80 కోట్ల పంచాయతీ నిధులను కేటాయించినట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై కూటమి ప్రభుత్వం ముందుటుందన్నారు. కార్యక్రమంలో తెనాలి మండలాధికారి అత్తోట దీప్తి, ఎమ్మార్వో గోపాలకష్ణ, కంచర్ల పాలెం జనసేన నాయకులు పాల్గొన్నారు.

బీసీలకు రక్షణ చట్టం చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

బీసీలపై రోజురోజుకూ దాడులు పెరిగిపోతున్నాయని, తక్షణమే బిసిలకు రక్షణ చట్టం రూపొందించి అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతికుమార్ అన్నారు. స్థానిక గుంటూరు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సంఘ సమావేశంలో క్రాంతికుమార్ మాట్లాడుతూరాష్ట్రంలో బిసిలు అణచివేతకు, దాడులకు గురవుతున్నారన్నారు. ఎన్నికల వాగ్దానం మేరకు బీసీలకు రక్షణ చట్టం అమలు చేయాలని కోరారు. అలాగే బిసిలకు చట్టసభలలో 33శాతం, స్థానిక సంస్థలు- నామినేటెడ్ పోస్టులు-నామినేషన్ వర్క్‌లలో 34శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీల వలెనే బిసిలకు బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. బీసీ గురుకుల విద్యాలయాలు, స్టడీ సర్కిళ్లు, వసతి గహాలను సకల సౌకర్యాలతో, బీసీ విద్యార్థులకు నిర్మించాలని, లేనిచో త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా నిరసనలు ధర్నాలు చేపడతామని క్రాంతి కుమార్ తెలియజేశారు. ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరు హనుమంతరావు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

ఎన్ఎంయు ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి - వినుకొండ

ఏపియస్ ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఈనెల 12, 13 తేదీలలో రాష్ట్రంలోని అన్ని డిపోల ఎదుట ధర్నా చేపట్టమని పిలుపునిచ్చింది. ఈ మేరకు మంగళవారం వినుకొండ డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాకు డిపో కమిటీ చైర్మన్ ఆర్. శ్రీనివాస రావు అధ్యక్షత వహించారు. డిపో ప్రెసిడెంట్ బి. సౌభాగ్య రాజు మాట్లాడుతూ విజయవాడ గవర్నర్ పేట డిపో స్థలాన్ని 99 ఏళ్ల పాటు "లులూ" సంస్థకు లీజుకు ఇవ్వడాన్ని వ్యతిరే కిస్తున్నామని, కొత్త పిఆర్సి కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, రావాల్సిన నాలుగు డిఏలను ప్రకటించాలని, మెరుగైన వైద్య సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని, రిటైర్మెంట్ ఉద్యోగులకు రావలసిన గ్రాడ్యుటి, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. 15 వేల ఖాళీలను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలని, కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, ఉద్యోగులకు రక్షణ కల్పించాలని కోరారు. డిపో కార్యదర్శి వి.ఎస్.పి నాయక్, ముప్పాళ్ళ శ్రీను, ఆదెయ్య, డిఎస్ రావు, రామారావు, కిరణ్, కె ఎస్.ఎన్ రెడ్డి, ప్రసాద్, రమణయ్య, కఠారి హరి బాబు, జిఎన్‌రావు, డి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డ్రగ్స్, యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - వినుకొండ

పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, వినుకొండ సీఐ శోభన్‌బాబు ఆధ్వర్యంలో పట్టణం లోని రాధా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు యాంటీ డ్రగ్స్, యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సైలు సమీర్‌బాష, సత్యనారాయణ పాల్గొని విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. డ్రగ్స్‌కు బానిసలైతే భవిష్యత్తు ఎలా నాశనమవుతుందో, కుటుంబాలు ఎలా చిన్నాభిన్నం అవుతాయో తెలిపారు. ర్యాగింగ్ చట్టరీత్యా నేరమని, దీనివల్ల విద్యార్థుల మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని చెప్పారు. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు తమ చదువుపై దృష్టి సారించి, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అధునాతన సాంకేతకతతో స్మార్టు మీటర్ల

ఏపిసిపిడీసిఎల్ సిఎండి పి. పుల్లారెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల


మాట్లాడుతున్న పుల్లారెడ్డి

స్మార్టు మీటర్ల లోఅధునాతన సాంకేతక పరిజ్ఞానం ఉందనీ, వాటిని ఉపయోగించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని ఏపిసిపి డీసిఎల్ సిఎండి పి. పుల్లారెడ్డి తెలిపారు. సాధారణ పర్యటన లో భాగంగా మాచర్ల వచ్చిన ఆయన మంగళవారం స్థానిక విద్యుత్‌శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం కెసిపి అతిథి గృహం లో విలేకర్లతో మాట్లాడుతూ విద్యుత్ సంస్థ నష్టాల్లో నడుస్తోందని తెలిపారు. స్మార్టు మీటర్లు వలన బిల్లులు ఎక్కువగా వస్తున్నాయని విలేకర్లు అడిగిన ప్రశ్నకు సమాధాన మిస్తూ కెవిఎచ్ ప్రకారం చార్జీలు నమోదు చేస్తుండటంతో లోడ్ ఎక్కువ పడినప్పుడు యూనిట్లు ఎక్కువ వినియోగం అయినట్లు చూపిస్తుందని అన్నారు. గత ఐదేళ్ళలో ప్రభుత్వం చార్జీలు వేయకపోవటం వలన ఆ భారం ఇప్పుడు వినియోగ దారులపై పడుతుం దన్నారు. సమావేశంలో టెక్నికల్ డైరక్టర్ ఎ.మురళీ కృష్ణ యాదవ్, ఎస్సీ ఆపరేషన్స్ డా.విజయ్‌కుమార్, ఈఈ అపరేషన్స్ ఎన్. సింగయ్య, ఎస్ఏవో వెంకటేశ్వరరావు, అధికా రులు, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ మదర్ సాహెబ్

'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

ప్రజాశక్తి - మాచర్ల

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం మాచర్ల పట్టణంలో 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ నిర్వహించారు. మాచర్ల మున్సిపల్ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ పోస్ట్ ఆఫీస్ సెంటర్, పార్క్ సెంటర్ మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు కొనసాగింది. బస్టాండ్ కూడలిలో మానవహారం ఏర్పాటు చేసి స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రముఖులు ప్రసంగించారు. మున్సిపల్‌చైర్మన్ మదర్‌సాహెబ్, కమిషనర్ వేణుబాబు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఓర్సు క్రాంతి కుమార్, బీజేపీ నాయకులు పోకూరి కాశీపతి, బొగ్గవరపు మస్తాన్రావు, ఏచూరి సురేష్, ఆలేటిసజ్జన్, కొమర కాశయ్య, బోయనాగిరెడ్డి, పీట్ల లక్ష్మణ్, రమణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని బొగ్గరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు జాతీయ జెండాలతో హర్ ఘర్ తీరంగా కార్యక్రమం మంగళవారం నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు ఎం.రామారావు తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ జెండాలతో గ్రామంలోని వీధులలో ర్యాలీ నిర్వహించి దేశభక్తి చాటేలా నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ ఎం.వెంకట్రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - విజయపురిసౌత్

హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ భద్రతా దళాల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సీఎఆర్పీఎఫ్ ఇన్స్పెక్టర్ గిరీష్ భట్ ఆధ్వర్యంలో భద్రతా బలగాలతో పాటు విద్యార్థులు జాతీయ జెండాలు చేతబట్టుకొని సాగర్ డ్యామ్‌పై భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీగా విజయ పురిసౌత్ కాలనీలో తిరిగారు.అనంతరం మానవ హారంగా ఏర్పడ్డారు. సీఎఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ గిరీష్‌భట్ మాట్లా డుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఏపీఆర్జేసి,ఏపీఆర్డిసి ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మహమ్మద్‌బాష విద్యార్థులు, ఉపాధ్యా యు లు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు మాత్రలు పంపిణీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలంలో10813మందికిగాను 10436 మందికి నులుపురుగుల నివారణ మందులు పంపిణీ చేసినట్లు ఎంపిడిఓ బండి శ్రీనివాసరెడ్డి తెలిపారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సత్తెనపల్లి మండలం లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అన్ని అంగన్వాడీ కేంద్రాలలో ఒకటి నుంచి 19 ఏళ్ల వయస్సు గల పిల్లలకు వైద్య సిబ్బంది నులిపురుగుల నివారణ మాత్రలు 'ఆల్బెండజోల్ టాబ్లెట్స్' ఉపాధ్యాయుల సహకారంతో సోమవారం మింగించారు. రామకృష్ణాపురం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల్లో డాక్టర్ పి.గౌతమి, ఫణిధం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ కవిత, డాక్టర్ సాయి తేజ రెడ్డి కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి పిట్టల శ్రీనివాసరావు, కమ్యూనిటీ హెల్త్ అధికారి మీనాక్షమ్మ, ఉపాధ్యాయులు ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మాచర్ల పట్టణంలోని 1వవార్డు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన మందులు పంపిణీ చేశారు. డాక్టర్ స్టెఫీగ్రేస్, (రాష్ట్ర నోడల్‌అధికారి), డాక్టర్ ధాక్షాయణి, డాక్టర్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఏటా రెండుసార్లు ఫిబ్రవరి, ఆగస్టులో డీవార్మింగ్ ప్రోగ్రాం నిర్వహిస్తూ 1 నుంచి 19 సంవత్సరాల వయసు పిల్లలందరికీ 'ఆల్బెండజోల్ టాబ్లెట్స్' వేస్తున్నారని తెలిపారు. డిపిఓ ఉన్నీర్‌బాషా, ఎంఇఓ ఎ.సురేష్, వార్డు కౌన్సిలర్ గట్ల అరుణ కుమారి, ఏఎన్ఎం తానియా బేగం, ఆశవర్కర్ నిర్మల, నగీన పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఉషారాణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి పెదకూరపాడు

నులిపురుగుల నివారణ మాత్రలు పెదకూరపాడు మండల విద్యాశాఖ అధికారి 2 తాడిశెట్టి సత్యనారాయణ తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు ఆదిత్య పంపిణీ చేశారు. మంగళవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలు, అంగన్వాడి కేంద్రాల్లో మాత్రలను అందజేశారు. సంవత్సరం నుంచి 19 సంవత్సరాల లోపు వారందరికీ అందజేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంట పరిశీలన

ప్రజాశక్తి - నాదెండ్ల

నాదెండ్ల మండలం కనపర్రు గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు మొక్కజొన్న పంటను పరిశీలించారు. రైతులు అనవసరంగా పురుగు మందులు, మోతాదుకు మించి ఎరువులు వినియోగించరాదని తెలిపారు. పంట వేసిన ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలని వివరించారు పిఎంఎఫ్‌బివై, ఆర్‌డబ్ల్యుబిసిఐఎస్ కింద పత్తి కంది మిరప పంటలకు ఆగష్టు 14 వరకు వరికి ఆగష్టు 31 వరకు పంట బీమా గడువు పొడిగించారని తెలిపారు. కార్యక్రమంలో నరసరావుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు రెగ్యులర్ వారు కేవీ శ్రీనివాసరావు మండల వ్యవసాయ అధికారి శ్రీలత వ్యవసాయ విస్తరణ అధికారులు జి.పి. శ్రీనివాసరావు జానీబాష, రైతులు వజ్రా సింగయ్య ప్రసాదు, నాతాని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్

ప్రజాశక్తి - నాదెండ్ల

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నాదెండ్ల మండలం నాదెండ్ల గ్రామంలో మంగళవారం మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నాదెండ్ల మండల సహకార బ్యాంకు అధ్యక్షులు నల్లమోతు హరిబాబు, నాదెండ్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారు పల్లి సత్యనారాయణ పాల్గొని ఆయిల్‌ఫామ్ తోటలు వేయడం వల్ల ఉపయోగం ఉంటుందని కంపెనీ వారే ఉచితంగా మొక్కలు ఇవ్వడం వల్ల రైతుకి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఉపాధి హామీ పథకానికి ఈ ప్లాంటేషన్ అనుసంధానం చేయటం వల్ల రైతులకు ఆర్థిక భారం తాగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారిని విజయలక్ష్మి, నాదెండ్ల గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రముఖ వ్యాపారి దౌర్జన్యం

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని 6వార్డులో పద్మజ హాస్పిటల్ పక్కన 34 సంవత్సరాల కిందట ఏర్పాటు చేసిన గేటెడ్ కమ్యూనిటీలో గృహాలు నిర్మించుకుని 40 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఈ వెంచర్‌తో సంబంధంలేని ప్రముఖ వ్యాపారి సముద్రాల వెంకన్న ఎటువంటి అనుమతులు లేకుండా తన స్థలంలో అక్రమ కట్టడాల నిర్మాణం కోసం 40 కుటుం బాలపై దౌర్జన్యం చేస్తూ గేటెడ్ కమ్యూనిటీ కాంపౌండ్ వాల్‌ను కూలదోల్చి మీ దిక్కున్న చోట చెప్పుకోమని బెదిరించారు. భయభ్రాంతులైన అక్కడి కుటుంబాలు మునిసిపల్ చైర్మన్ దస్తగిరిని, మునిసిపల్ కమిషనర్ బోస్‌ని, టౌన్ ప్లానింగ్ అధికారిని సంప్రదించి న్యాయం చేయమని కోరారు. సమస్యను చీఫ్ విప్ జి.వి.ఆంజనేయులు దృష్టికి తీసుకువెళ్ళగా బాధితులకు తగిన న్యాయం చేయాలనీ, భవిష్యత్


ఎమ్మెల్యే ఆంజనేయులుకు వినతిపత్రం ఇస్తున్న బాధితులు

లో ఇలాంటివి జరగకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్‌ని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ వివరణ ఇస్తూ రోడ్డు పొడిగింపుకి సంబంధించి ఎటువంటి అను మతులు గాని, తీర్మానంగాని లేదని తెలిపి తగుచర్యలు తీసు కుంటామని అన్నారు. సమస్యను తెలియపరచిన వారిలో బెజవాడ వెంకట నాగేశ్వరరావు, వెంకటేశ్వర రెడ్డి, జె.ఆంజ నేయులు, కొప్పురావూరి శ్రీనివాసరావు, ఎస్.కే హమీద్, సిహెచ్. మణికంఠ, ఫణికుమార్, జి ప్రసాద్, కే.ప్రసాద్, ఎం. సుబ్బారావు, కే రామారావు, బి. ధనలక్ష్మి పాల్గొన్నారు.


ప్రధానోపాధ్యాయులుకి నగదు అందజేస్తున్న నాగేంద్రుడు

జడ్‌పి హైస్కూలుకు రూ.15వేలు వితరణ

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక జడ్పీ హైస్కూల్‌కు కంప్యూటర్ ప్రింటర్ కొనుగోలు నిమిత్తం రూ.15వేలను విశ్రాంత ఉపాధ్యాయులు గాండ్ల మూల నాగేంద్రుడు మంగళవారం అందజేసినట్లు పాఠశాల హెచ్ఎం సిహెచ్. వీరప్పయ్య తెలిపారు. పాఠశాలకు అవసరమైన ప్రింటర్‌ను అడిగినవెంటనే ఇచ్చినందుకు పాఠశాల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా దాత నాగేంద్రుడు మాస్టారు మాట్లాడుతూ ప్రతి నెల తనకు వస్తున్న పింఛను సొమ్మును తన తల్లిదండ్రులు గాండ్ల మూల సుబ్బయ్య, చెంచమ్మ జ్ఞాపకార్థం అవసరమైన వారికి తనవంతు సేవాకార్యక్రమాలు చేస్తున్నానని తెలియజేశారు. సేవాకార్యక్రమాలు చేస్తున్నందుకు దాత నాగేంద్రుడు మాస్టారును పాఠశాల సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎంఎన్. పద్మజ, పాఠశాల పిడిఆర్. రాధాకృష్ణమూర్తి, గోవింద్‌నాయక్, బి.రామాంజనేయులు, ఎలీషా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ గ్రంథాలయ దినోత్సవం

ప్రజాశక్తి-ఈపూరు

మండల కేంద్రమైన ఈపూరు శాఖ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ దినోత్సవంను గ్రంథాలయ నిర్వాహకులు గంటా శ్రీనివాసరావు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎస్.ఆర్.రంగనాథన్ 133వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు గ్రంథాలయాలు వాటి ప్రాముఖ్యతపై వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

బస్సు షెల్టర్‌లో పార్కింగ్ నేరం

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలోనే బస్సు షెల్టర్లు ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేయడం నేరమనీ, తొలగించని పక్షంలో చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ డిఎం డి. వీరస్వామి హెచ్చరించారు. మంగళవారం తనిఖీ చేసి వాహనాలను ఫోటో తీసి పోలీసులు అందజేశారు. ప్రయాణికుల కోసం షెల్టర్ నిర్మిస్తే వాహనాలను నిలపటం ఏంటని ప్రశ్నించారు ఈ నెల 15 నుంచి డిపో పరిధిలోని 75 బస్సులకు గాను 64 బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. డిపోకు రోజుకు రూ.13 నుంచి 18 లక్షలు దాకా ఆదాయం వస్తుందని 21వేల మంది రాకపోకల సాగిస్తున్నారన్నారు.

మాచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా డాక్టర్ రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్



2025-26 సంవత్సరానికి గానూ లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ నూతన అధ్యక్షులుగా డాక్టర్ గుర్రం రాజశేఖరరెడ్డి ఎన్నికయ్యారు. మంగళవారం లయన్స్ క్లబ్ సభ్యులు నూతన కార్యకర్గాన్ని ఎన్నుకున్నారు. క్లబ్ కార్యదర్శిగా లయన్ మేడం వెంకట పుల్లారావు, కోశాధికారిగా షేక్ మహమ్మద్ హనీఫ్ ఎన్నుకోవటం జరిగింది. నూతన కమిటీ కార్యవర్గ సభ్యులను డా.రామచంద్రారెడ్డి, డాక్టర్ హరికష్ణ, డాక్టర్ కమలహాసనరావు, కొమరా నాగేశ్వరావు, సుబ్బారావు, తిరుమలయ్య, శ్రీనివాసరెడ్డి, తెలంగాణ జానీ, నరేంద్ర, సాంబశివరావు అభినందించారు.

విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి - యడ్లపాడు

భారతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా దింతనపాడు ఎంపిపిఎస్ ఫీడ్బ్యాక్ తీసుకొని చురుకైన సమాధానం చెప్పిన వారికి బహుమతులు స్లేట్ పెన్సిల్స్ పెన్నులు అందజేశారు. అంగన్వాడీ, తిమ్మాపురం ఎంపిపిఎస్ (ఎల్ఇ)లో నులిపురుగుల నివారణపై నరేంద్ర సువర్ణ కుమారి ఫౌండేషన్ వారు అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్‌మాస్టర్స్, టీచర్స్ అంగన్వాడీ టీచర్స్ ఆశాలు, ఆయాలు ఫౌండేషన్ అధ్యక్షురాలు నరేంద్ర సువర్ణకుమార్, ఉపాధ్యక్షులు వై. ప్రసాదరావు పాల్గొన్నారు.

బుచ్చిరాం ప్రసాద్, బ్రహ్మంకు పదవులు

కార్పొరేషన్ చైర్మన్లుగా నియామకం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాకు చెందిన ఇద్దరు టిడిపి నాయకులకు కార్పొరేషన్ పదవులు దక్కాయి. రాష్ట్ర స్థాయిలో వివిధ కార్పొరేషన్ పదవులకు చైర్మన్లు ప్రకటించిన ఆ పార్టీ అధిష్టానం గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి చెందిన బుచ్చిరాం ప్రసాద్‌కు బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించారు. అలాగే గురజాల నియోజకవర్గం మాచవరం మండలానికి చెందిన నాదెండ్ల బ్రహ్మం చౌదరికి కమ్మ కార్పొరేషన్ చైర్మన్ పదవిని కేటాయించారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాకు చెందిన దాదాపు 10 మంది నాయకులకు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్లు దక్కించుకోగా తాజాగా మరో ఇద్దరికి అవకాశం దక్కింది. టిడిపిలో నామినేటెడ్ పదవుల నియామకం దాదాపుగా పూర్తి కావస్తున్న నేపథ్యంలో 2014 నుంచి ఇప్పటి వరకు పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న బ్రహ్మం చౌదరి, బుచ్చిరాం ప్రసాద్‌కు ఎట్టకేలకు రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవులు దక్కాయని పార్టీ వర్గాలు తెలిపాయి.

బసవతారకం కేన్సర్ హాస్పిటల్‌కు

నేడు రాజధానిలో శంకుస్థాపన

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరుకు సమీపంలో బసవతారకం కేన్సర్ ఆసుపత్రి,ఇండో - అమెరికన్ రీసెర్చ్ సెంటర్ నిర్మాణానికి బుధవారం ఉదయం గం 9.30 కి భూమిపూజ నిర్వహించనున్నారు. సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే, బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ నందమూరి బాలకృష్ణ, మున్సిపల్ శాఖా మంత్రి పి నారాయణ, వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సత్య కుమార్, గుంటూరు ఎంపి, కేంద్ర గ్రామీణాభివద్ధి,కమ్యూనికేషన్ శాఖ సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, మాదిగ వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవితో పాటు డాక్టర్ దత్తాత్రేయుడు నోరి, డాక్టర్ పోలవరపు రాఘవరావు,డాక్టర్ గడ్డం దశరథరామిరెడ్డి, జె ఎస్ ఆర్ ప్రసాద్, ఎం భరత్, బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ హాస్పిటల్,రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, ట్రస్ట్ బోర్డు సభ్యులు నారా బ్రాహ్మణి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొంటారు. 2014 - 19లో నాటి టిడిపి ప్రభుత్వ హయాంలో కేన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి 15 ఎకరాలను కేటాయించడం జరిగింది. టిడిపి ప్రభుత్వం అధికారం నుంచి దిగిపోయి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆసుపత్రి నిర్మాణ పనుల ఊసే లేకుండా పోయింది. కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చాక ఆసుపత్రి నిర్మాణానికి మరో 6 ఎకరాలు కేటాయించడం జరిగింది. దీంతో బాలకృష్ణ ఆసుపత్రి స్థలాన్ని పరిశీలించారు. ఆ ప్రాంతంలో హెచ్ టి విద్యుత్ లైన్‌లు అడ్డుగా ఉన్నాయని, వాటిని తొలగిస్తే ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రారంభించేందుకు వీలుగా ఉంటుందన్న బాలకృష్ణ విజ్ఞప్తి మేరకు సిఆర్‌డిఎ అధికారులు ట్రాన్స్‌కోకు లేఖ రాశారు. దీంతో హెచ్ టి విద్యుత్ లైన్‌లను తొలగించారు. ఈ నేపథ్యంలో 13 వ తేదీన ఆసుపత్రి నిర్మాణానికి భూమిపూజ నిర్వహిస్తామని తెలిపారు. మంగళవారం అధికారులు ఆసుపత్రి నిర్మాణానికి భూమిపూజ నిర్వహించే ప్రదేశాన్ని తుళ్లూరు డి ఎస్ పి మురళీకష్ణ, సిఐ కె శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు.



భూమిపూజ జరిగే ప్రదేశాన్ని పరిశీలిస్తున్న డి ఎస్ పి మురళీకృష్ణ, తదితరులు

ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ..

బసవతారకం కేన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి భూమిపూజ అనంతరం స్థానిక అయ్యన్న చెరువు ఒడ్డున టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ జరగనుంది. కార్యక్రమంలో బాలకృష్ణ, పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ పాల్గొంటారు.



మాట్లాడుతున్న మేయర్

రేపు జాతీయ జెండా ప్రదర్శనపై మేయర్ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

జాతీయ స్థాయిలో గుంటూరు ఖ్యాతిని చాటేలా 14న హర్‌ఘర్ తిరంగా 10 కిలోమీటర్ల జాతీయ జెండా ప్రదర్శనను సమిష్టిగా విజయవంతం చేయాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. మంగళవారం జిఎంసి కౌన్సిల్ హాల్లో నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి హర్ ఘర్ తిరంగా జాతీయ జెండా ప్రదర్శనపై జిఎంసి, విద్యాశాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తొలుత కమిషనర్ చాంబర్‌లో మేయర్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, కమిషనర్, జిఎంసి ఎస్ఈ, సిటి ప్లానర్, ట్రాఫిక్ సిఐ అశోక్ కుమార్‌లు ప్రదర్శనకు గుర్తించిన రోడ్లు, ట్రాఫిక్ నియంత్రణ అంశాలపై చర్చించి, నగరంలో మదర్ థెరిస్సా విగ్రహం నుండి ఎల్‌విఆర్ క్లబ్, కొరిటెపాడు జంక్షన్, ఐటిసి హోటల్, జెకెసి కాలేజి రోడ్డు, ఆర్టీఓ ఆఫీస్ రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్-ఫేజ్ 2, చిల్లీస్ ధాబా జంక్షన్, లాడ్జి సెంటర్ ద్వారా తిరిగి మదర్ థెరిస్సా విగ్రహం వరకు రూట్ మ్యాప్‌ని సిద్దం చేశారు.మేయర్ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా 10 కిలోమీటర్ల జాతీయ జెండా ప్రదర్శన గుంటూరులో జరగనున్నదని, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 14న మధ్యాహ్నం 3 గంటలకు జాతీయ జెండా ప్రదర్శన ఉంటుందన్నారు. అలాగే హర్ ఘర్ తిరంగా లో భాగంగా ఈ నెల 13 నుండి 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహిళా పోలీసులతో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్లమనోహర్

త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో మంత్రి పరిశీలన

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి మూడవ పట్టణ పోలీస్ స్టేషను మంత్రి నాదెండ్ల మనోహర్ మంగళవారం సందర్శించారు. తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ, డిఎస్పి బి జనార్ధనరావు తో కలిసి స్టేషన్ లో మౌలిక వసతులను పరిశీలించారు. స్టేషన్లో రికార్డులను పరిశీలించి సిఐ ఎస్ రమేష్ బాబు తో మాట్లాడారు. అనంతరం పోలీస్ స్టేషన్లో మహిళా సిబ్బంది అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. నేరాల నియంత్రణకు సమన్వయంతో పనిచేయాలని పోలీసులకు సూచించారు. డ్రగ్స్ రహిత పట్టణంగా తీర్చిదిద్దాలని అన్నారు. కార్యక్రమంలో పట్టణ సిఐ లు మల్లికార్జునరావు, రాముల నాయక్, ఎస్సై లు సిబ్బంది పాల్గున్నారు.

అదనపు బడ్జెట్ కేటాయించాలి

ప్రజాశక్తి - తాడేపల్లి

రాష్ట్రంలోనివివిధ జిల్లాలలో వివిధ కాంట్రాక్ట్ పనులను పూర్తి చేసినప్పటికీ, వాటికి సంబంధించిన బిల్లులు రావడం లేదు అని రాష్ట్ర బిల్డింగ్ కాంట్రాక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ విజయకుమార్, ప్రధాన కార్యదర్శి ఎం వి ఏ సూర్య ప్రకాష్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం తాడేపల్లి బైపాస్ రోడ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.తక్షణమే ప్రభుత్వంస్పందించి కేటాయించిన బడ్జెట్ వినియోగంపై ఉన్న త్రైమాసిక పరిమితులను పూర్తిగా సడలించాలని డిమాండ్ చేశారు. కేటాయించిన బడ్జెట్లను వెంటనే ఉపయోగించడానికి వీలు కల్పిస్తూ మరియు పనులు పూర్తి చేయడానికి అవసరమైన అదనపు బడ్జెట్ కేటాయింపులకు మార్గం సుగమం చేయాల నీ కోరారు. గతంలో ఉన్న విధానాన్ని కొనసాగిస్తూ బిల్లు లు లు ఆలస్యం లేకుండా సి ఎఫ్ ఎం ఎస్ లో నిరంతరం బిల్లు అప్లోడ్ పద్ధతిని అమలు చేయాల నీ డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ బిల్లులు మరియు చెల్లింపులకు సంబంధించిన డి లింకింగ్ విధానాన్ని తక్షణమే అమలు చేయాలి అని కోరా రు. పై విషయాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మరియు మంత్రి లోకేష్ స్పందించాలనీ కోరారు. కాంట్రాక్టర్స్ సమస్యలు అన్నిటిని తీర్చడానికి హైపర్ కమిటీని వేయాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బిల్లు లు రాని పక్షంలో రాష్ట్రంలోని కాంట్రాక్టర్లందరూ సమావేశమై తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని హెచ్చరించారు.

స్మార్ట్ మీటర్లు వద్దని సిపిఎం ప్రచారం

ప్రజాశక్తి - గుంటూరు

ప్రతిపక్షంలో ఉండగా స్మార్ట్ మీటర్లు పగలగొట్టాలని పిలుపునిచ్చిన నారా లోకేష్ కూటమి మంత్రి వర్గం స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని సిపిఎం నాయకులు కార్తీక్ కోరారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని పాతగుంటూరు నాగలక్ష్మీ నగర్‌లో సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ స్మార్ట్ మీటర్లు వద్దంటూ మంగళవారం ప్రచారం చేశారు. కార్తీక్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు ఏర్పాటును వేగవంతం చేస్తూనే మరోపక్క ప్రజలు వద్దంటే మీటర్ అమర్చరని చెప్పడం హాస్యాస్పదంగా



ఉందని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు టి.శ్రీనివాసరావు, బాషా, వాస్తవ్ సాయి, కుమార్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - పెదకాకాని

అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 17 చెక్కులను రూ.9,96,060 మొత్తాన్ని పెదకాకాని మండలంలోని లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి



సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడం తోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెదకాకాని మండల కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎసెండ్ ఈ-స్పోర్ట్స్‌తో వివిఐటి ఒప్పందం

ప్రజాశక్తి - పెదకాకాని : మండల పరిధిలోని నంబూరు గ్రామంలో గల వాసిరెడ్డి వెంకటాద్రి సాంకేతిక విశ్వా విద్యాలయం ఆధ్వర్యంలో విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించే ందుకు దుబాయ్‌కు చెందిన ప్రముఖ ఈస్పోర్ట్స్ సంస్థ ఎసెండ్ ఈస్పోర్ట్స్‌తో మంగళవారం అవగాహన ఒప్పందం చేసుకుంది. ఎసెండ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఐ.ఎస్.ఎన్ ప్రదీప్, వివిఐటియూ సెక్రటరీ సూర్యదేవర బదరీప్రసాద్ ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా విద్యార్థులలో ఉన్న సృజనాత్మకత, నైపుణ్యాన్ని పెంపొందించి గేమ్ డిజైన్, డవలప్మెంట్‌తో పాటు కోచింగ్, కంటెంట్ రైటింగ్, ఈ-గేమ్స్ అడే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించవలసిన నియాలను విద్యార్థులకు తెలియజేస్తారు. ఈ గేమ్స్ రంగంలో గల ఉద్యోగ అవకాశాలకు తగ్గట్టు విద్యార్థులను సన్నద్ధం చేస్తారు. ఆధునాతన సాంకేతిక సాధనాలైన ఆగ్ మెంటెడ్ రియాలటీ, వర్చువల్ రియాలిటీ, యూనిటి టూల్ మరియు అన్ రియల్ ఇంజన్ వంటి అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ మామిళ్లపల్లి శ్రీకష్ణ, సంధానకర్త డాక్టర్ పి. కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ అరెస్టుపై కాంగ్రెస్ నిరసన

ప్రజాశక్తి - మంగళగిరి

ఓట్లు చోరీ చేసి బిజెపి ప్రభుత్వం గద్దెనెక్కిందని ఆధారాలు చూపిస్తూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని మంగళగిరి టౌన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కంతేటి జీవన్ సాగర్ అన్నారు. ఈ పోరాటం రాజకీయం కోసం కాదని ప్రజాస్వామ్యం రాజ్యాంగం ఓటు హక్కు రక్షణ కోసమేనని అన్నారు. మంగళగిరి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఓట్ల చోరీపై చేస్తున్న పోరాటానికి మద్దతు తెలుపుతూ మంగళవారం ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ కు చేరుకున్న ర్యాలీ రోడ్డుపై బైఠాయించి బిజెపి ప్రభుత్వంపై వ్యతిరేక నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకొని ఎమ్మార్వో దినేష్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ కే జీవన్ సాగర్, గుంటూరు జిల్లా మహిళా ప్రెసిడెంట్ జంజనం శారద, మంగళగిరి టౌన్ మహిళా ప్రెసిడెంట్ కె రాధిక, కె ఎలమంద, కె పున్నారావు, డి.వీరప్రసాద్ డి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం డెమోక్రసీని నాశనం చేసి ఓటు హక్కును దొంగలించి మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిందని వారు ధ్వజమెత్తారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

జిల్లాలో సెప్టెంబర్ 9న జరగబోయే జాతీయ లోక్‌అదాలత్‌లో క్రిమినల్, సివిల్ కేసుల పరిష్కారానికి కృషి చేయాలని, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ బి.సాయికళ్యాణచక్రవర్తి అన్నారు. మంగళవారం ఆర్థిక సంస్థలు, బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణచక్రవర్తి మాట్లాడుతూ కేసుల సత్వర పరిష్కారానికి తీసుకోవలసిన చర్యల గురించి వారికి వివరించారు. సమావేశంలో నాల్గవ అదనపు జిల్లా జడ్జి ఆర్.శరత్‌బాబు, మూడవ అదనపు జిల్లా జడ్జి సి.హెచ్. వెంకటనాగశ్రీనివాసరావు, రెండవ అదనపు జిల్లా జడ్జి వై.నాగరాజా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియావుద్దీన్ , బార్ ప్రెసిడెంట్ వై . సూర్యనారాయణ పాల్గొని స్టేక్ హోల్డర్స్ కు తగు సలహాలు సూచనలు ఇచ్చారు .

ఆర్డీఒ కార్యాలయంలో న్యాయవిజ్ఞాన సదస్సు..


జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ .జియాఉద్దీన్ మంగళవారం గుంటూరు ఆర్డీఒ కార్యాలయంలోని లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను సందర్శించి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సయ్యద్. జియాఉద్దీన్ అక్కడ ఉన్న సీనియర్ సిటిజన్స్‌తో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు . అలాగే వారికి తగు సలహాలు సూచనలు ఇచ్చారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ద్వారా ప్రజలకు అందే న్యాయ పరమైన విషయాల గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఒ కె .శ్రీనివాసరావు పారా లీగల్ వాలంటీర్ మహమ్మద్ .రఫీ పాల్గొన్నారు.


ప్రజాశక్తి వార్షికోత్సవసభలో ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు


మాట్లాడుతున్న పల్నాడు కలెక్టర్ ఎస్.అరుణ్‌బాబు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు




ఎమ్మెల్యే అరవిందబాబుకు సత్కారం


కలెక్టర్ అరుణ్‌బాబుకు సత్కారం


కెఎస్ లక్ష్మణరావుకు సత్కారం

విద్య, వ్యవసాయం ద్వారా పల్నాడు అభివృద్ధి

- ప్రభుత్వ ఆధ్వర్యంలో కాలేజీలు పెట్టాలి
- వరికపూడిసెల ప్రాజెక్టు పూర్తి సత్వర అవసరం
- పారిశ్రామిక, పర్యాటక వనరుల వినియోగంలోనూ నిర్లక్ష్యం
- 'పల్నాడు జిల్లా సమగ్రాభివృద్ధి' సదస్సులో కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా, నాదెండ్ల

ప్రాథమికంగా వ్యవసాయం, అక్షరాస్యత శాతం పెరిగితేనే పల్నాడు జిల్లా సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు అన్నారు. 'పల్నాడు జిల్లా సమగ్రాభివృద్ధి' అంశంపై నరసరావుపేట పట్టణంలోని మున్సిపల్ అతిథి గృహంలో పల్నాడు విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కమిటీ చైర్మన్ గుంటూరు విజయ్ కుమార్ అధ్యక్షతన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ 800 ఏళ్ల క్రితమే చాపకుడు సిద్ధాంతం, నాయకురాలు నాగమ్మ పుట్టిన ఘన కీర్తి కలిగిన పల్నాడు జిల్లా పారిశ్రామికంగా, పర్యాటకంగా, వ్యవసాయ పరంగా, ఇతర వనరులున్నా పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచలేదన్నారు. జిల్లాకు మణిహారమైన వరికపూడిసెల ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వాలు, పాలకులు రాజకీయ అంశంగా భావించి రాజకీయ లబ్ధి పొందుతున్నారని అన్నారు. 1996లో చంద్రబాబు, 2008లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, 2023లో జగన్మోహన్‌రెడ్డి సిఎంల హోదాల్లో శంకుస్థాపనలు చేసినా పునాదిరాళ్ల దశ దాటలేదని విమర్శించారు. పల్నాడు ప్రాంతం కృష్ణానదికి దగ్గరగా ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో సాగు, తాగు నీరు అందడం లేదని, నాగార్జున సాగర్ దిగువనే ఉన్న మాచర్ల, గురజాల అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొన్ని మండలాల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే నీటికోసం ప్రజల బాధలు వర్ణనాతీతమని చెప్పారు. వరికపూడిసెల ఎత్తిపోతల పథకం ద్వారా వెల్దుర్తి, దుర్గి, బొల్లాపల్లి, ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలాలలో లక్ష ఎకరాలకు సాగు నీరు, 100 గ్రామాలకు తాగునీరు అందించడం సాధ్యమవుతుందని, తద్వారా పల్నాడు ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని తెలిపారు. వరికపూడిసెల అవసరాన్ని నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలోనే చర్చించారని, 1980లో వరికపూడిసెల కోసం ఉద్యమించిన ఫలితంగా 1996లో అప్పటి సిఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారని అన్నారు. బొల్లాపల్లి ప్రాంతంలో 2 వేల అడుగులు బోర్లు వేసినా నీరు పడడం లేదని, వరికపూడిసెల పూర్తయితే భూగర్భ జలాలు పెరుగుతాయని అన్నారు. పల్నాడులో నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకుని వరికపూడిసెలను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల 10వ తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో పల్నాడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మొదటి స్థానం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అక్షరాస్యత శాతం పరంగా వెనుకబడి ఉండడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని పాఠశాలలకు ఉపాధ్యాయులు వెళ్లేందుకు విముఖత వ్యక్తం చేస్తున్నారని, ఆయా ప్రాంతాల్లో సరైన వసతులు లేకపోవడమే దీనికి కారణమని అన్నారు.



వినుకొండ, మాచర్లలో మాత్రమే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉందని, జిల్లా కేంద్రం నరసరావుపేటలో ప్రభుత్వ రంగంలో పిజి సెంటర్, ప్రతి నియోజకవర్గంలో జూనియర్, డిగ్రీ కళాశాల ఏర్పాటుతో అక్షరాస్యత శాతం మెరుగుపడుతుందని అన్నారు. వినుకొండలో ఉద్యాన కళాశాల ఏర్పాటుకు సిఎం చంద్రబాబు ఇచ్చిన హామీ అమలు చేయాలని కోరారు. పర్యాటకంగా నాగార్జున సాగర్, భౌద్ధుని కొండ, కోటప్పకొండ కొండ, అమరావతి, కొండవీడు కోట, ఎత్తిపోతల జలాశయం ఉన్నప్పటికీ పర్యటకులకు ప్రభుత్వాలు సరైన వసతులు కల్పించలేదని అన్నారు. స్పిన్నింగ్, సిమెంట్ ఫ్యాక్టరీలు ఉన్నప్పటికీ బీహార్, ఉత్తరాంధ్ర, రాజస్థాన్ వంటి ప్రాంతాల నుండి కార్మికులు రావడంతో స్థానికంగా ఉపాధి అవకాశాలు దక్కడం లేదని తెలిపారు. పిడుగురాళ్ల మండలంలోని బ్రాహ్మణపల్లి మెడికల్ కళాశాలను ప్రైవేటు పరం చేసేందుకు కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, దీనిపై వామపక్షాలు, ప్రజా సంఘాలు ప్రజలు పెద్ద ఎత్తున పోరాడి ప్రభుత్వ రంగంలోనే కొనసాగేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ కె.మధులత, తహశీల్దార్ కె.వేణుగోపాలరావు, వివిధ సంఘాల నాయకులు కట్టా కోటేశ్వరరావు, డి.శివకుమారి, జి.మల్లీశ్వరి, మస్తాన్‌వలి, సిలార్ మసూద్, కె.రామారావు, ఎస్.వెంకటేశ్వరరాజు, సయ్యద్ రబ్బాని, ఏపూరి గోపాలరావు, బి.నాగేశ్వరరావు, ఆకుల నాగేశ్వర రావు, ఎం.రాంబాబు, ఉప్పలపాటి రంగయ్య, చక్రవరం సత్యనారాయణరాజు, కాసా రాంబాబు, ప్రజాశక్తి దినపత్రిక సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విజయ్‌కుమార్


మాట్లాడుతున్న శివరామకృష్ణ


మాట్లాడుతున్న గోపాలరావు


మాట్లాడుతున్న శంకరరావు


ప్రజానాట్య మండలి కళాకారుల గేయాలాపన


కెఎస్ లక్ష్మణరావు, గుంటూరు విజయ్‌కుమార్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు



సభికులు



వేదికపై అతిథులు

